16 . 10. 2025
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
గురువారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 138 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper



## రెవెన్యూలో విప్లవాత్మక సంస్కరణలు

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15 :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ

## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

**ఆస్ బయోటెక్ సదస్సుకు ఆహ్వానం**



## అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటి ఉపయోగం**

**ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ వెల్లడి**



# మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాం

### బీహార్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవండి

### బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం

న్యూఢిల్లీ,అక్టోబర్15( వెలుతురు):
*బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు చేరువయ్యేందుకు బిజెపి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లాలని ప్రధాని మోదీ సూచించారు. అక్కడ అనుసరించాల్సిన వ్యూహంపై ఆ రాష్ట్ర బీజేపీ బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను నేరుగా కలుసుకుని తెలియజేయాలని సూచించారు. 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంలో భాగంగా 'నమో యాప్' ద్వారా ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలతో బుధవారంనాడు సంభాషించారు.*

'ప్రతి కార్యకర్త తమ తమ ఏరియాల్లో మోదీనే. నా తరఫున ప్రభుత్వ పథకాలపై ప్రజలకు గ్యారెంటీ ఇవ్వండి' అని మోదీ సూచించారు. ప్రభుత్వ పథకాలకు, పౌరులకు మధ్య వారధిగా



కార్యకర్తలు నిలవాలన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఏవిధమైన లబ్ది చూకూరుతోందో ఇంటింటికి వెళ్లి వారికి వివరించాలని కోరారు. ఐక్య ఎన్డీయే ఈ ఎన్నికల్లో విజయాన్ని సాధించి, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జీవికా యోజన' పథకంలో లబ్దిదారుగా ఉన్న పూర్ణియాకు చెందిన బీజేపీ కార్యకర్త మేఘా దేవితో మోదీ మాట్లాడుతూ, మహిళా లబ్దిదారులను కలుసుకుని ప్రభుత్వ పథకాలతో వారికి ఏ విధంగా మేలు జరుగుతుందో వివరించాలని సూచించారు. దీపావళి పండుగ వస్తున్నందున ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపుతో మహిళలకు ఏవిధంగా లబ్ది చేకూరుతోందో వివరించాలని, అందుకు సంబంధించిన డాటాను ఫోన్లలో రెడీ చేసుకుని ఆయా కుటుంబాలకు షేర్ చేయాలని సూచించారు. స్థానిక మహిళా

## సివిల్ వివాదాల్లో పోలీసులు తల దూర్చవద్దు

**గీత దాటితే వేటు తప్పదు: డీజీపీ శివధర్ రెడ్డి**

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:



సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చవద్దని, సివిల్ వివాదా లను పరిష్కరించిన పోలీసు స్టేషన్లు, సంబంధిత అధికా రులపై తక్షణమే వేటు పడుతుందని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. హోం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ ఎవరూ సివిల్

## ఉరితీతా..ప్రాణాంతక ఇంజక్షనా?

- మరణశిక్ష అమలులో పాతవిధానమే
- సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ



# మావోయిస్టులకు వరుస దెబ్బలు

సిఎం ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మల్లోజుల

అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు

నేడు ఛత్తీస్ గడ్ సిఎంముందు లొంగిపోతారని ప్రచారం

సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది లొంగుబాటు





నాగపూర్/హైదరాబాద్, అక్టోబర్15(వెలుతురు):
ఏరివేత తప్పదు..లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హోంమంత్రి హెచ్చిరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా లొంపోతున్నారు. లొంగిపోయిన వారు బతికిపోతే..లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల

# బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ది లేదు
- పార్లమెంటులో బిల్లు పెడితేనే సాధ్యం
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలతోనే ఇది సాకారం
- కృష్ణయ్యకు స్పష్టం చేసిన కెటిఆర్

హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):
బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ–ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో



ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు



## నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా

ప్రజల వద్దకే వెళ్లి వారినే అడుగుతా

ప్రజల్లో మమేకం కావడం ద్వారా దారివేస్తా

జాగృతి జనం బాట చేపట్టిన కవిత

పోస్టర్ ఆవిష్కరణలో సంచలన విషయాలు వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):
జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఓ రకంగా ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జాగృతిని తీసుకుని వెళ్లే ప్రయత్నంలో

## నేడు శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జునిడిని దర్శించుకుంటా

**రూ.13, 400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**


**ఎక్స్ వేదికగా మోదీ తెలుగులో ట్వీట్**

న్యూఢిల్లీ,అక్టోబర్15( వెలుతురు):
ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా లో గురువారం పర్యటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రధాని



## మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి ప్రయోజనాలు
- ఉమ్మడి కర్నూలు జిల్లా కూటమి నేతలతో బాబు టెలి కాన్ఫరెన్స్
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యటను విజయం చేయాలని పిలుపు



అమరావతి,అక్టోబర్15 (వెలుతురు):
ప్రధాని మోడీ ఒకరోజు పర్యటనను విజయవంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్

# జలమండలిలో భారీ అవకతవకలు

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:
తెలంగాణలో మరో డిపార్ట్మెంట్ లో భారీ స్థాయిలోడబ్బుల గోల్ మాల్ జరిగినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ వర్క్స్ సీవరేజెస్ %ు% బోర్డు లో కోట్లాది రూపాయల టెండర్లను తమకు నచ్చిన కాంట్రక్టర్ కె ఎలాంటి అర్హత లేకున్నా కట్టబెట్టడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత ప్రభుత్వంలో పదేళ్లు ఓ మంత్రి దగ్గర ఓఎస్డీ గా చేసిన కమిషనర్ మల్లి కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యంత కీలక డిపార్ట్మెంట్ లో ఎండీగా కొనసాగుతున్నారు. వాస్తవానికి టీఆరెస్ పిరియడ్ లో కీలకంగా వ్యవహరించిన పలువురు ఐఏఎస్ లకు కాంగ్రెస్ లో పెద్దగా ప్రాముఖ్యత ఇవ్వాలని భావించలేదు. పాలనా పరమైన నిర్ణయాల్లో ఇబ్బందులు రాకుండా ఉండేందుకు కొంతమంది ఆఫీసర్లను అలాగే కొనసాగించారు. మరికొంత మందికి కొత్త శాఖల బాధ్యతలు అప్పగించారు. అయితే అశోక్ రెడ్డి ప్రమోటీ ఐఏఎస్ అధికారి. అందులోను టీఆరెస్ కు అత్యంత నమ్మకంగా వ్యవహరించిన ఆఫీసర్ కూడా అలాంటి అధికారికి కేవలం కులం కార్డు చుసి కీలకమైన హెచ్ఎండబ్ల్యుఎస్ బాధ్యతలు ఇచ్చారన్న పేరుంది. అయితే మ్యానింగ్ అండ్ ఆపరేషన్స్ టెండర్స్ లో దాదాపు 118 కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగినట్లు తెలుస్తోంది. దీనికోసం ఎలాంటి అర్హత లేని జీవిస్కె కంపెనీకి టెండర్లు ఇచ్చి ఎండీ భారీగా కమిషన్లు అందుకున్నారని సమాచారం. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే అమృత్ స్కిం లో రెండు నుండి మూడు వేల కోట్ల వరకు అవకతవకలు జరిగాయని చెప్తున్నారు. ఇక ప్రస్తుతం గ్రేటర్ వ్యాప్తంగా డివిజన్ కార్యాలయాలు , సర్కిల్ ఆఫీస్ ల కోసం నూతన భవనాలు నిర్మించాలన్న యోచనలో వాటర్ వర్క్స్ ఎండీ ఉన్నట్లు తెలుస్తోంది.ఒక వేళ దీనికి ప్రభుత్వం నుండి అనుమతి వస్తే భారీగా కమిషన్లు కలిసే వచ్చే ఛాన్స్ ఉంది. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నట్లు కింది స్థాయి సిబ్బంది చెప్తున్నారు. అదే విధంగా ఓఆర్ ఆర్ తో పాటు ఆర్ఆర్ఆర్ లో భాగంగా మంచినీళ్ల పైప్ లైన్ కోసం నచ్చిన వాళ్లకు టెండర్లు అప్పగించాలని చూస్తున్నారట ఎండి. ఇదే గనక జరిగితే ఈ ప్రాజెక్టు అంచనా విలువ పదివేల కోట్ల వరకు ఉంటుదని అంచనా. ఇలా వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ లో ప్రజల



కోసం కాకుండా కమిషన్ల కోసం పనులు జరుగుతున్నాయని ఖైరతాబాద్ జలమండలి కార్యలయంలో చర్చ జరుగుతుంది.పైన ఉన్నది తమ సామజిక వర్గానికే చెందిన వారే కావడం తో తనను ఎవరు ఎం చేయలేరని ఎండి తన సన్నిహితుల వద్ద చెప్పుకుంటున్నారట.

## గూగుల్ రాకతో మారనున్న విశాఖ

- దీని పెట్టుబడులతో లక్ష మందికి పైగా ఉపాధి
- ఎఐకి సంబంధించి అనేక కంపెనీలు రాక
- చరిత్ర సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం
- మీడియాతో ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

అమరావతి, అక్టోబర్15(వెలుతురు):
గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేశ్



వెలుతురు

# మావోయిస్టులకు వరుస దెబ్బలు

వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి. మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు. ఇదిలావుంటే ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహ భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.

## మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాం

గ్రూపులను కలుసుకుని వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, వాటిని రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని పేర్కొన్నారు. ఈసారి బిహార్‌లో రెండుసార్లు దీపావళి రానుందని, మొదటిది అక్టోబర్ 20న అయితే రెండవది నవంబర్ 14న ఎన్డీయే సాధించబోయే విజయోత్సవమని అన్నారు. ఉమెన్ ఎంప÷-లాయిమెంట్ స్కీమ్ ద్వారా బీహార్‌లోని 1.2 కోట్ల మంది మహిళలకు లబ్ది చేకూర్చామని చెప్పారు. కేంద్రం, నితీష్ కుమార్ ప్రభుత్వ హయాంలో అమలవుతున్న పథకాల లబ్దిదారుల జాబితాను తయారు చేసుకోవాలని, సంక్షేమ పథకాల సక్సెస్ స్టోరీలతో కూడిన వీడియోలను తమతమ ఏరియాల్లోని కుటుంబాలకు షేర్ చేయాలని దిశానిర్దేశర చేశారు. ఓటింగ్‌ను పండుగలా జరుపుకోవాలని, కమ్యూనిటీ స్ఫూర్తిని పటిష్టం చేసేందుకు బూత్ టీమ్‌లు లంచ్ షేర్ చేసుకోవాలని అన్నారు. ఆర్జేడీ హయాంలోని ఆటవిక రాజ్యంలో ఎన్నో అకృత్యాలు జరిగాయని, అప్పటి తప్పిదాల పాలన, ప్రస్తుత అభివృద్ధి పాలనకు మధ్య తేడాను యువతకు తెలియజేసే ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 'బూత్ పటిష్టంగా ఉంటే విజయం మరింత పటిష్టంగా ఉంటుంది' అంటూ కార్యకర్తలను మోదీ ఉత్సాహపరిచారు.

## నేడు శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జునిడిని దర్శించుకుంటా

పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టారు ప్రధాని మోదీ. ఆంధ్రప్రదేశ్‌లో 'రేపు అంటే అక్టోబర్ 16వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13, 400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ఉన్నాయని ప్రధాని మోదీ తన ట్వీట్ ద్వారా వెల్లడించారు.

## సివిల్ వివాదాల్లో పోలీసులు తల దూర్చవద్దు

వివాదాల్లో తల దూర్చవద్దని కోరుతూ రాష్ట్ర పోలీసులనుద్దేశించి రాసిన అంతర్గత లేఖలో శివధర్ రెడ్డి పేర్కొన్నారు. సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయన్న సంగతి ప్రతి పోలీసుకూ తెలుసునని, అయినా వాటిపై దృష్టి సారించే అధికారు లపై కఠిన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదన్న డీజీపీ.. అవినీతి, అక్రమాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుందన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

**హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):**

తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా-పసిఫిక్' ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా పరిగణించే 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆహ్వానం పలికారు. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం గమనార్హం. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సదస్సు జరగనుంది. ఈ రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించ నున్నారు. తెలంగాణలో ఈ రంగంలో అనుకూలతలు, అవకాశాలపై మాట్లాడనున్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు తీసుకొచ్చే అవకాశం ఆయనకు దక్కింది.

## రెవెన్యూలో విప్లవాత్మక సంస్కరణలు

వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలను చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ కలెక్టర్ ల నుంచి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌లుగా పదోన్నతి పొందిన 13 మంది అధికారులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. సాదాబైనామాల దరఖాస్తుల పరిష్కారానికి భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను రూపొందించడం జరిగిందని దీనికి అనుగుణంగా సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గత ప్రభుత్వంలో సాదా బైనామాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారుకానీ 2020 ఆర్వోఆర్ చట్టంలో పరిష్కారం చూపించలేదని ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కొంత మంది హై కోర్టును ఆశ్రయించగా స్టే విధించిందని దీనిపై ఇటీవల కోర్టు స్టేను తొలగించడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటుందని రెవెన్యూ విభాగంలో వీలైనంతవరకూ అన్ని కేడర్లలో పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు. పదోన్నతులు పొందినవారు ప్రజలతో మమేకమై రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు.

## అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**బెంగళూరు,అక్టోబర్15( వెలుతురు):**

అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ అన్నారు. వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు నారాయణన్ వెల్లడించారు. వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిష ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచు కున్నామన్నారు. 2027లో చేపట్టబోయే మానవ సహిత గగనయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇస్రో ప్రణాళికలను పంచుకున్న వి. నారాయణన్ గగన్‌యాన్‌లో భాగంగా తాము మరిన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్మాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

## ఆన్‌లైన్ మోసాలపై పోలీసుల హెచ్చరిక

**- ఎలాంటి లింకులను ఓపెన్ చేయొద్దని సూచన**

**హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):**

ఆన్‌లైన్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. దీపావళితో పాటు రాబోయే పండుగల సందర్భంగా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే వాళ్లు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫేక్ ఈ కామర్స్ వెబ్‌సైట్లు, మాల్వేర్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫెస్టివల్ డిస్కౌంట్ల పేరుతో బ్యాంక్ వివరాలు, క్రెడిట్ కార్డ్ సమాచారంతో మోసాలకు సైబర్ కేటుగాళ్లు పాల్పడుతున్నారని తెలిపారు. వాట్సాప్, ఢూఓఢూ, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ ద్వారా ఫేక్ షాపింగ్ లింక్‌లపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. నమ్మకమైన ఈ కామర్స్ వెబ్‌సైట్లలో మాత్రమే షాపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని ఖాతాలకు 2-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2ఈం) ఆప్షన్ ఏర్పాటు చేసుకోవాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

## గూగుల్ రాకతో మారనున్న విశాఖ

అన్నారు.గూగుల్ పెట్టుబడితో లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయి. చరిత్ర సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం. ఆనాడు కియా ఏర్పాటుతో చరిత్ర సృష్టించాం. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెడుతోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అతిపెద్ద విజయం. నవంబర్‌లో మరిన్ని శు భవార్తలు ఉంటాయి. వైకాపా పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. డేటా సెంటర్ అంటే ఏంటో గతంలో పనిచేసిన మంత్రికి తెలుసా? నవంబర్ నుంచి విద్యుత్ ఛార్జీలు యూనిట్‌కు 13 పైసలు తగ్గేలా చర్యలు తీసుకుంటాం అని నారా లోకేశ్ తెలిపారు. సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను. వారికి డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెల రోజుల్లో యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశా. నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు సీఎంను కలిశారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్ని చోట్లా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. అనంతపురం, కర్నూలుకు పంప్డ్ స్టోరేజ్, సిమెంట్ ఫ్యాక్టరీలు వస్తున్నాయి. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఎకో సిస్టమ్‌ను తీర్చిదిద్దుతున్నాం. శ్రీసిటీ గ్రేటర్ ఎకోసిస్టమ్‌లో అనేక పెట్టుబడులు తీసుకొస్తున్నాం. డైకెన్, బ్లూస్టార్, ఎల్జీ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ తీసుకొస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. ఉత్తరాంధ్రలో టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. ఎంవోయూలపై సంతకాలు కాదు.. ఆచరణలో చేసి చూపిస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నాం. ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఛాలెంజ్‌గా తీసుకున్నాం. ఏ ఒక్క కంపెనీ కూడా మన రాష్ట్రం నుంచి వెళ్లే పరిస్థితి రాదు. గత ఐదేళ్లలో ఏపీలో విధ్వంసం జరిగింది. అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉన్నాయి.. ఏపీలో మాత్రం డబుల్ ఇంజిన్ బు÷-లలెట్ ట్రైన్ ఉంది. దిల్లీలో ప్రధాని మోదీ, ఏపీలో సీఎం చంద్రబాబు కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు.

## మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరు తోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు. రేపు కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని చెప్పుకొచ్చారు. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు, నేతలు కొనియాడారు.

## నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా

ఉన్నారు. అలాగే ఇది బిఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న దండయాత్రగానే చూడాలి. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మాట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్‌ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని..సామాజిక తెలంగాణ సాధించుకోలేక పోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు. 'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

## బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరఫున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్ప÷-లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా బీసీ రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగితేనే ప్రభుత్వాలు, పార్టీలు స్పందిస్తాయన్నారు. 'ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం దశాబ్దాలు నడిచింది. అన్నాదమ్ముల మధ్య వాటాలు ఎప్పటికైనా పంచాల్సిందే. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ఎప్పటికైనా తప్పదు. ప్రజల మధ్య విభేదాలు పెరగకముందే సామరస్యంగా పరిష్కరించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు సహకరించాలి' అని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి దశ దిన కర్మలో పాల్గొన్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**- ఆమె చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి**



**హన్మకొండ వెలుతురు అక్టోబర్ 15:**
హన్మకొండ,వడ్డేపల్లి పీజీఆర్ గార్డెన్ లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి కాంతమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. స్వర్గీయ కాంతమ్మ గారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దొంతి మాధవ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. మంత్రి వెంట నివాళులు అర్పించిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు,తదితరులు ఉన్నారు.

## ధాన్యం కోనుగులు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి



**ఆలేరు వెలుతురు అక్టోబర్ 15:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో FPO ఆధ్వర్యంలో ధాన్యం కోనుగులు కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**- త్వరలో అక్రిడిటేషన్ పాలసీ**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్దతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు.వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

## ప్రెస్ క్లబ్ నామినేషన్లు వైస్ ప్రెసిడెంట్ గా ఎ.రాజేష్




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
రాజకీయం, సమస్యల పై మేధో అక్షర మధనం చేస్తూ ప్రభుత్వాలకు ,ప్రజలకు మధ్య వారధిగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్ట్ లకు మానసిక ప్రశాంతత, ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని పోందేందుకు ఏర్పాటు చేసుకున్న ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు రానే వచ్చాయి. బుధవారం ఉదయం నుంచే ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎంతో కోలాహాలంగా జరిగింది. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ జర్నలిస్ట్ రాజేష్. ప్రస్తుతం ట్రెజరర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ఈసారి ఉపాధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు. క్లబ్ సభ్యులకు సేవలందించడంతో పాటు క్లబ్ అభివృద్ధిలో ఎ.రాజేష్ తన వంతు కృషి చేశారు. రాజేష్ కు మద్దతుగా అనేకమంది సీనియర్ జర్నలిస్టులు నామినేషన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు కె.విరహత్ అలి, ఆర్. రవికాంత్ రెడ్డి, డి. విజయకుమార్ రెడ్డి, వి.రమేష్, వైట్ల.రమేష్, శిగా శంకర్ , హరిప్రసాద్, సి.వనజ, అబ్దుల్ ,ఈ.జనార్ధన్ రెడ్డి, ఎ. శ్రీకాంత్ ,ఎ.పద్మావతి, ఎం. రమాదేవి, చిన్న పత్రికల సంఘం నాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## “మా ఊరి గుండెచప్పుడు” కవితా సంపుటి ఆవిష్కరణ

### - సాహిత్య స్ఫూర్తికి కొత్త దారులు

***సాహిత్యం మన సమాజానికి అద్దం. కవిత్వం అంటే కేవలం పదాల ఆట కాదు - మన హృదయ స్పందన, మన ఊరి గుండె చప్పుడు. అలాంటి ఆవేశభరిత భావాలను ప్రతిబింబించే మన్నారం నాగరాజు రచించిన “మా ఊరి గుండెచప్పుడు” అనే కవితా సంపుటి ఇటీవల ఆయన కొడుకు వివాహ రిసెప్షన్ సందర్భంగా విశేషంగా ఆవిష్కృతమైంది. సాంప్రదాయ ఆహ్వానాల కంటే భిన్నంగా, నాగరాజు ఈ వేడుకను సాహిత్యోత్సవంగా మార్చి, కొత్త తరానికి ఒక నూతన ఆలోచనను అందించారు.***



ఈ ప్రత్యేక సందర్భంలో ప్రజా గాయకురాలు, విమలక్క, అమర్,( కూర దేవేందర్) సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ, గోరేటివెంకన్న, ప్రొఫెసర్ న నుమాస స్వామి, లు ఈ కవితా సంపుటిని ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ తమ మాటలలో మన్నారం నాగరాజు కవిత్వంలోని సానుభూతి, గ్రామీణ జీవన వాస్తవాలు, సామాజిక స్పృహను ప్రశంసించారు. కవిత్వం అంటే పుస్తక పుటల్లో మాత్రమే ఉండకూడదని, జీవితపు వేడుకల్లో కూడా సాహిత్యాన్ని చోటు చేసుకోవాలనే నూతన సందేశాన్ని నాగరాజు ఈ ఆవిష్కరణ ద్వారా ఇచ్చారు.“మా ఊరి గుండెచప్పుడు” లోని ప్రతి కవిత కూడా పల్లె మనిషి ఊపిరి, శ్రమ, ప్రేమ, బాధ, ఆశలను ప్రతిబింబిస్తుంది. ఈ సంపుటి ద్వారా నాగరాజు తన ఊరి భావజాలాన్ని పదాల రూపంలో నిక్షిప్తం చేశారు. పల్లె సాంస్కృతిక విలువలు, భూమి వాసన, మనిషి మధ్య బంధాలు అన్నీ ఈ కవితలలో జీవంతో లేవని పాఠకులు అంటున్నారు.
విమలక్క మాట్లాడుతూ – “ఇలాంటి కవితా ఆవిష్కరణలు కొత్త తరాన్ని సాహిత్య వైపు ఆకర్షిస్తాయి. వేడుకల్లో కవిత్వానికి స్థానం ఇవ్వడం ఒక స్ఫూర్తిదాయక నిర్ణయం” అని అన్నారు. వెస్లీ గోరేటి, వెంకన్న, ప్రొఫెసర్ నమాస స్వామి లు కూడా ఇదే తాత్పర్యంతో అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమం కేవలం ఒక కవితా పుస్తక ఆవిష్కరణ మాత్రమే కాదుబీ సాహిత్యం, కుటుంబం, సాంస్కృతిక విలువలు ఒకే వేదికపై కలిసిన చారిత్రాత్మక ఘట్టం. మన్నారం నాగరాజు ఈ స్ఫూర్తిదాయక ఆలోచనతో సాహిత్యాన్ని ప్రజల మధ్య జీవంతంగా ఉంచుతూ, కవిత్వానికి కొత్త దిశను చూపించారు.
“మా ఊరి గుండెచప్పుడు” కవితా సంపుటి %-% పేరు వింటేనే మన ఊరి హృదయ స్పందన వినిపిస్తుంది. సాహిత్యాన్ని వేడుకల్లో భాగం చేసిన ఈ ప్రయత్నం, భవిష్యత్తు తరాలకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది.

**మన్నారం నాగరాజు**
**సామాజిక రాజకీయ విశ్లేషకులు.**

## 50 పడకల ఆసుపత్రి,123 కోట్లతో కృష్ణానదిపై వంతెనకి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు

**- ఆత్మకూరు, అమరచింత మండలాలు కనీవినీ ఎరుగని రీతిలో స్థాయిలో అభివృద్ధి చేస్తాను**
**- గత ఎమ్మెల్యే ప్రజలను కనీసం గుర్తుపట్టని పరిస్థితి**
**- మంత్రి వాకిటి శ్రీహరి**



**ఆత్మకూరు వెలుతురు అక్టోబర్ 15:**
మక్తల్ నియోజకవర్గంలో ఆత్మకూరు మండలంలో బుధవారం రోజు ఏఐసీసీ పరిశీలకులు పాండిచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పర్యటించారు. వనపర్తి డీసీసీ అధ్యక్ష ఎంపిక పక్రియలో వారు ఆత్మకూరు పర్యటన చేశారు.పట్టణంలో ఓ ఫంక్షన్ హాలులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్బంగా నారాయణస్వామి మాట్లాడుతూ



రాహుల్ గాంధీ నాలుగు నెలలు, నాలుగువేల కిలోమీటర్లు చేపట్టిన జోడోయాత్ర చారిత్రాత్మక పాదయాత్ర అని తెలిపారు. మోడీ ప్రభుత్వంలో 12 ఏండ్లుగా దేశం ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, బీహార్లో ఏలాగైనా ఎన్నికలు గెలవాలని ఓట్ల చోరీకి పాల్పాడుతోందని ఆయన దుయ్యాబట్టారు. రాహుల్,సోనియా గాంధీల ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడి ఎంపికలో కార్యకర్తల అభిప్రాయం తీసుకుంటున్నామన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని నారాయణస్వామి పిలుపునిచ్చారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పాండిచ్చేరికి సిఎంగా,మూడు సార్లు కేంద్ర మంత్రిగా వ్యవహరించిన వ్యక్తి డీసీసీ ఎంపికకు రావడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు. అందరిని కలుపుకొని పోయే వ్యక్తికే డీసీసీ పీఠం అని దానికోసమే ఈ కార్యకర్తల అభిప్రాయామన్నారు. పేదోడి గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ,ఆర్థిక మాంద్యం ఉండి లోటు బడ్జెట్ ఉన్నా సిఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు ఆపలేదు.చివరి బీదవాడి వరకు కూడా సంక్షేమ పథకాలు అందించే పార్టీ కాంగ్రెస్ పార్టీ,రోటి కపడా,మాఖాన్,గరిబి హటావో నినాదంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. ప్రజలు అడిగినా అడగకున్న అభివృద్ధి చేస్తానని ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఆత్మకూరులో 50 పడకల ఆసుపత్రి భూమి పూజ, 123 కోట్ల బడ్జెట్తో గద్వాల ఆత్మకూరును కలిపే విధంగా కృష్ణా నదిపై వంతెన సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి శ్రీహరి గారు తెలియజేశారు.ఆత్మకూరు,అమరచింత మండలాల్లో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తానన్నారు.ఈ అభివృద్ధి ప్రోగ్రెస్ రిపోర్ట్ ప్రతి ఇంటికి పంపిస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం లో ప్రతిఒక్కరిని పేరు పెట్టి పిలిచే వ్యక్తిని నేనని.గత బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేను ప్రజలు కూడా గుర్తుపట్టలేని దుస్థితిలో ఉండేదన్నారు.ప్రజల కోసం కార్యకర్తలు కష్టపడాలని కార్యకర్తల కోసం నేను కష్టపడతానన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు ఎవ్వరిని అంటే వాళ్ళనే అభ్యర్తులుగా నిలబెడతానని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పీసీసీ పరిశీలకులు బొజ్జ సంధ్య మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తకే డీసీసీ అధ్యక్ష పదవి వస్తుందని దీని కోసం ప్రతీ కార్యకర్త అభిప్రాయం పీసీసీ తీకుంటుందని తెలిపారు. మంత్రి శ్రీహరి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాడని,పేద లేదు ధనికుడు లేదు ఎవ్వరైనా భుజం మీద చేయి వేసి మాట్లాడే వ్యక్తి శ్రీహరి అని బొజ్జ సంధ్య తెలిపారు . ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు, %మీాజ% అమీర్ అలీ ఖాన్, నాగరాజు గౌడ్, వనపర్తి మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ఆయుబ్ ఖాన్, కృష్ణ మురళి, తులసి రాజ్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## హ్యామ్ రోడ్ల నిర్మాణంపై నేటి కేబినేట్‌లో నిర్ణయం

**- అధికారులతో సమీక్షించిన మంత్రికోమటిరెడ్డి**

**హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):**
హ్యామ్ రోడ్లు, టిమ్స్ హాస్పిటల్స్ వంటి పలు ప్రాజెక్టులపై చర్చించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిన కారణంగా, ప్రభుత్వం హ్యామ్ విధానంలో పెద్ద ఎత్తున రాష్ట్ర రోడ్లు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.రోడ్లు, భవనాలు శాఖపై సమీక్ష నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేటి కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఎర్రమంజిల్ ప్రధాన కార్యాలయంలోని సమావేశంలో మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ల నిర్మాణంపై సీరియస్‌గా ఉన్నారని, రాష్ట్రంలో నాణ్యమైన రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని దృష్టి సారిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రేపు క్యాబినెట్‌లో తీసుకునే నిర్ణయం రాష్ట్ర రోడ్ల నిర్మాణానికి మైలురాయిగా ఉంటుందని, వచ్చే 30 నెలల్లో తెలంగాణలో



‘దేశంలోనే బెస్ట్ రోడ్స్‘ అనే పేరుని అందించగల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రోడ్ల నిర్మాణం దశలవారీగా, హ్యామ్ విధానం ప్రకారం అమలు చేయబడనుంది. అదేవిధంగా, పేద ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించే టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచి, అత్యంత త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

## ఉరితీతా..ప్రాణాంతక ఇంజక్షనా?

**న్యూఢిల్లీ,అక్టోబర్15( వెలుతురు):**
మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

# సంపాదకీయం.. అఫ్గాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ది చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు.



సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘనిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమీర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్యాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్ఘాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబంరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్ఘానిస్తాన్ మాత్రం నిర్ద్వంద్వంగా ఖండించింది. ఇది మాములు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్గాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు. అఫ్గాన్ ద్వారా మనం లబ్ది పొందే అవకాశం దక్కడంతో పాటు, పాక్‌కు చెక్ పెట్టేందుకు మరింత బలం చేకూరిందనే చెప్పాలి.

## నేటి ప్రధాని పర్యటన సెడ్యూల్ విడుదల

**- ప్రత్యేక విమానంలో నేరుగా కర్నూలుకు చేరిక**



**అమరావతి,అక్టోబర్15( వెలుతురు):**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇప్పటికే షెడ్యూల్ ఖరారైంది. అధికారిక సమాచారం ప్రకారం.. ప్రధాని మోదీ గురువారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సున్నిపెంట వెళ్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. అక్కడ ఉదయం 11.15 గంటలకు శ్రీ భమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుంటారు. స్వామివార్ల దర్శనం అనంతరం మధ్యాహ్నం 12.10 గంటలకు శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని ప్రధాని సందర్శిస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ప్రధాని మోదీ మళ్లీ సున్నిపెంటకు చేరుకుంటారు. అటునుంచి హెలికాప్టర్‌లో నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ ఎలిప్యాడ్ వద్దకు వెళ్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తరువాత మధ్యాహ్నం 3 గంటలకు అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈ సభ అనంతరం 4.50 నిమిషాలకు కర్నూలు ఎయిర్‌పోర్టుకు వెళ్లి.. అక్కడి నుంచి ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.

## సంగారెడ్డి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత

**సంగారెడ్డి,అక్టోబర్15( వెలుతురు):**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. మునిపల్లి ఎస్సై రాజేశ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈమేరకు కంకోల్ టోల్‌ఎ÷-లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. రెండు వాహనాల్లో తరలిస్తున్న 260 కిలోల గంజాయి పొట్లాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పారిపోయేందుకు యత్నించగా.. నలుగురిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.1.30 కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. వాహనాలను స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విషాదం

**- ఇద్దరు చిన్నారులను చంపి ..తండ్రి ఆత్మహత్య**



**కొత్తపేట, అక్టోబర్15(వెలుతురు):**
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు చిన్నారులను చంపి తండ్రి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆలమూరు మండలం చిలకలపాడులో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారంతో ఎస్సై నరేశ్ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని చేరుకుని పరిశీలించారు. ఇంట్లో పావులూరి కామరాజు (35), అభిరామ్ (10), గౌతమ్ (7) విగతజీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. కామరాజు గతంలో వాలంటీర్‌గా పనిచేశారు. 2020లో ఆయన భార్య ఆత్మహత్య చేసుకుంది. అప్పటి నుంచి ఇద్దరు పిల్లలతో కలిసి కామరాజు ఉంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## అలనాటి గాయని రావు బాలసరస్వతి దేవి అస్తమయం

### అనేక చిత్రాల్లో పాటలు పాడిన ఘనత ఆమెది



**హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):**
అలనాటి గాయని రావు బాలసరస్వతి దేవి (97) అనారోగ్యంతో హైదరాబాద్ మణికొండలోని స్వగృహంలో బుధవారం ఉదయం 8 గంటలకు తుదిశ్వాస విడిచారు. 1928 ఆగస్ట్ 29న జన్మించిన రావు బాలసరస్వతి గొంతు ఆకాశవాణి సంగీత కార్యక్రమాలతో తెలుగు వారికి సుపరిచితం. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగు వారికి పరిచయమయ్యారు. 'సతీ అనసూయ' చిత్రంలో తొలి పాటను ఆలపించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో 2000కు పైగా పాటలు పాడారు. బాల సరస్వతి అసలు పేరు సరస్వతిదేవి. చిన్నప్పటి నుంచే పాటలు పాడడంతో అందరూ ఆమెను బాలసరస్వతి అని పిలిచారు. దీంతో ఆమెకు బాలసరస్వతిగా గుర్తింపు వచ్చింది. 'సతీఅనసూయ ధ్రువవిజయం' అనే చిన్నపిల్లలు నటించిన సినిమాలో గంగ పాత్రలో బాల సరస్వతి కనిపించారు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోవడంతో పాటు నటనపై ఆసక్తి లేకపోవడంతో ఆ తర్వాత అవకాశాలు వదులుకున్నారు. సినిమాలలో తొలి నేపథ్య గాయనిగానూ ఆమె ఎంతో పేరు తెచ్చుకున్నారు. 'స్వప్నసుందరి, పిచ్చిపుల్లయ్య, పెళ్ళిసందడి, శాంతి, షావుకారు, దేవదాసు, లైలా మజ్ను, భాగ్యలక్ష్మి, మంచి మనసుకు మంచి రోజులు' తదితర చిత్రాల్లో ఘంటసాల, ఏ.ఎం.రాజా, సౌందర్‌రాజన్, పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి, ఏ.పి. కోమల లాంటి వారితో కలిసి ఆమె పాటలు పాడారు. రావు బాల సరస్వతి అసలు పేరు సరస్వతి. తల్లి తండ్రుల పేర్లు విశాలాక్షి, కావేటి పార్థసారధి. ఆమె తండ్రి గాయకులు, ప్రధానంగా వీణ, సితారు వాయించేవారు. చెన్నై లో కొంత కాలం ఉండి అనంతరం గుంటురుకి మారారు. ఆలకూరు సుబ్బయ్య వద్ద బాల సరస్వతి 1939లో కర్ణాటక సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించారు. ఆపైన బాల సరస్వతిని ఆమె తండ్రి ముంబై తీసుకెళ్ళి, హిందుస్తానీ సంగీత ప్రముఖులైన ఖేల్కర్, సినీ సంగీత దర్శకులు వసంత్ దేశాయ్ వద్ద అభ్యాసం చేయించారు. అలానే మద్రాసులో పిచ్చుమణి అయ్యర్ దగ్గర ఆమె వీణ నేర్చుకున్నారు. సి. పుల్లయ్య దర్శకత్వం వహించిన 'సతీ అనసూయ'లో రావు బాలసరస్వతి గంగ వేషం వేశారు. ఆ యూనిట్ లో ఆమె చిన్నపిల్ల. దానికి ఆకుల నరసింహారావు సంగీత దర్శకులు. చిన్నప్పుడు పాటలు పాడటానికి వెళ్ళినప్పుడు ఆమెను బేబీ సరస్వతి అని పిలిచేవారు. ఆ తర్వాత బాల సరస్వతి అనడం మొదలు పెట్టారు. అదే చివరకు ఆమె పేరు అయిపోయింది. బాల సరస్వతి సుమారు 12 సినిమాలలో బాల నటిగా కనిపించారు. 1943లో ప్లే బ్యాక్ కొత్తగా వచ్చింది. దానికి ముందు ఎవరి పాటలు వారే పాడుకునే వారు. ఆ సమయంలో భాగ్యలక్ష్మి సినిమాకు మొట్టమొదటగా ప్లే బ్యాక్ పాడారు బాల సరస్వతి. పెద్దాయక ఆమె తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషా చిత్రాలలో పాటలు పాడారు. ముఖ్యంగా శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, కృష్ణశాస్త్రి రాసిన పాటలను ఆమె ఎక్కువగా పాడారు. కోలంక జమీందారీకి చెందిన రాజారావు ప్రద్యుమ్న కృష్ణ మహీపతి సూర్యారావు ఆమెను 1944లో వివాహమాడారు. జమీందారీ కట్టుబాట్ల వల్ల, నటిగా సినిమాల్లో పాల్గొనడం తగ్గించారు. రాను రాను సినీ నేపథ్య గాయనిగా ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకోవాల్సి వచ్చింది. అయితే ఆమె ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో ఎన్నో లలిత గీతాలు ఆలపించారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ మొదలైన దక్షిణ భారత భాషల్లో సైతం ఎన్నో పాటలు పాడారు. 1974లో విజయనిర్మల దర్శకత్వం వహించిన 'సంఘం చెక్కిన శిల్పాలు' చిత్రంలో ఆమె పాట పాడారు. అదే సమయంలో సి. నారాయణరెడ్డి రాసిన మీరా భజన్స్ నూ గానం చేశారు. అష్టపదులు, తరంగాలు, జావళీలు, తెలుగు మీరా భజనలు, లలిత గీతాలను సాలూరి హనుమంతరావు, సాలూరి రాజేశ్వర రావు, రమేష్ నాయుడు, బాలాంత్రపు రజనీకాంత రావు, పెండ్యాల నాగేశ్వర రావు మొదలైన ప్రముఖ సంగీత కర్తల నిర్దేశకత్వరలో ఆమె పాడగా, ఆకాశవాణిలో అవి ప్రసారమయ్యాయి. సాలూరి రాజేశ్వరరావు తో పాడిన ప్రైవేటు గీతాల ఆల్బమ్స్ బాగా ప్రాచుర్యం పొందాయి. రావు బాలసరస్వతికి ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులు వచ్చాయి. రామినేని ఫౌండేషన్, అజో విభో కందాళం ఫౌండేషన్, పాలగుమ్మి విశ్వనాథం స్మారక పురస్కారం ఇలా అనేక అవార్డులు లభించాయి.

## ప్రధాని పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**పోలీస్ అధికారులకు డిజిపి హరీష్ గుప్తా ఆదేశాలు**




**కర్నూలు,అక్టోబర్15( వెలుతురు):**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. పోలీసు అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇవాళ(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అడిషనల్ డీజీ ఎన్.మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ప్రధాని మోదీ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై డీజీపీ పలు సూచనలు చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వీవీఐపీలు వెళ్లేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.




## వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

**- కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్**



**న్యూఢిల్లీ,అక్టోబర్15( వెలుతురు):**
భారతదేశపు సెమీ-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0 ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు. సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

## సిపిఆర్ పై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం.




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని , డాక్టర్ ఆశ్రిత రెడ్డి ప్రోగ్రామ్ ఆఫీసర్, %చీజణ% పేర్కొన్నారు. జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ కార్యాలయము సికింద్రాబాద్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సిపిఆర్ అవగాహన సదస్సులో డా : శ్రీకళ ప్రోగ్రామ్ ఆఫీసర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. శ్రీకళ ప్రోగ్రాం ఆఫీస్ మాట్లాడుతు డాక్టర్. వెంకటి జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు సిపిఆర్ పై కార్యాలయ అధికారులు ఉద్యోగులు, వివిధ విభాగాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి సిపిఆర్ పై అవగాహన కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే కార్డియోపల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తులు ప్రాణాలను ఎలా కాపాడగమో అనే విషయాన్ని గ్రహిస్తే , ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందని అన్నారు . అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడానికి అవసరమైన నైపుణ్యాలను ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. స్టార్ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ హరిప్రసాద్,డా :మౌనిక మాట్లాడుతూ వ్యక్తి శ్వాస తీసుకోవడం లేదా గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స. గుండెపోటు, లేదా ఇతర అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితులలో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, ప్రజలకు సిపిఆర్ పద్ధతులను నేర్పడంతో తద్వారా అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ మంత్రి కొండా సురేఖ ఆధిపత్యానికి అడ్డు రావాలని చూస్తే తగిన బుద్ధి చెప్తాం

**- ఐదు శాతం లేని వారు 60 శాతం ఉన్న వారిపై పెత్తనం చేయడమేంటి**

**- బీసీ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
బలహీన వర్గాలకు చెందిన మంత్రి కొండ సురేఖను ఐదు శాతం లేని అగ్రకులానికి చెందినటువంటి మంత్రి ఆమె పెత్తనాన్ని ఆధిపత్యాన్ని అడ్డుకోవడం సరికాదని అలా చేస్తే బీసీలంతా తిరుగుబాటు చేస్తారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ మంత్రిగారి సొంత జిల్లాలో ఆమెకు తెలియకుండా ఆమె మంత్రిత్వ శాఖలో కావాలని మేడారం టెండర్ల పనుల విషయంలో కలుగజేసుకొని ఇబ్బంది పెట్టడం సబబు కాదన్నారు. బీసీలను ఇబ్బంది పెట్టాలని చూస్తే బీసీ సమాజ ఊరుకోదని లింగంగౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొడుగు మహేష్ యాదవ్ బోల్లపెల్లి స్వామిగౌడ్ వీరబోయిన లింగం యాదవ్ నరసింహ నాయక్ గూడూరు భాస్కర్ గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## షాట్‌గన్ షూటింగ్ పోటీలో తెలంగాణ రాష్ట్ర షూటర్లకు పతకాల వర్షం



**బషీర్బాగ్ వెలుతురు 15 అక్టోబర్:**
చెన్నై లో జరిగిన 16వ సౌత్ జోన్ షాట్‌గన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన షూటర్లు అద్భుతంగా రాణించి దాదాపు అన్ని పతకాలను గెలుచుకున్నారు.పతక విజేతలుగా ఇ.చేతన్ రెడ్డి, సైఫ్ అత్తారి,ఇ. శ్రేయ్ రెడ్డి,టి. అగస్త్య రెడ్డి, వెన్న నవీన్ కుమార్, ఇ. ప్రజీద రెడ్డి, మునీక్, యువేక్, సోహైలుద్దీన్ ఫరూఖీ, అమీనుద్దీన్ ఒవైసీ, యూహాన్ నోరియా, నీరవ్ రెడ్డి, వేదాంత్ రెడ్డి, ఉత్తర రెడ్డి ల నిలిచారు.కర్ణాటక, తమిళనాడు,కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,పుదుచ్చేరి నుండి షూటర్లు ఈ పోటీలో పాల్గొన్నారు.విజేతలకిఅవార్డును తమిళనాడు పోలీస్ కమిషనర్ టి. శంకర్ ఐపీఎస్,తమిళనాడు రైఫిల్ అసోసియేషన్ అధ్యక్షుడు డివిఎస్ రావు ,తమిళనాడు రైఫిల్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజా రాజ్‌గోపాల్ తోడైమాన్,తమిళనాడు రైఫిల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రవి,కార్యదర్శి రాజశేఖర్ ప్రదానం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ ని కలిసిన యంగలి గోపి గౌడ్



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
తెలంగాణ రాష్ట్ర నూతనంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (DGP) గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ B. శివధర్ రెడ్డి, IPS గారిని ది. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వైస్ చైర్మన్ యంగలి గోపి గౌడ్ ఈరోజు డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో యంగలి గోపి గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల శాంతి భద్రతను కాపాడడంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషిని అభినందించారు. నూతన డీజీపీ B. శివధర్ రెడ్డి తన అనుభవం, దూరదృష్టి, సర్వీసు స్ఫూర్తితో తెలంగాణ పోలీస్ వ్యవస్థను మరింత ప్రజాముఖంగా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు

## 42% బీసీ రిజర్వేషన్ల సాధన కోసం,రాజ్యాంగ సవరణ చెయ్యాలి

**- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్**




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
42% బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పార్లమెంటును సమావేశ పరిచి బీజేపీ, కాంగ్రెస్ జాతీయ పార్టీ లు అన్నిటితో మద్దతుతో భారత రాజ్యాంగంన్నీ సవరించాలి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది అయినప్పటికీ రాష్ట్ర హై కోర్టు తీర్పు కు భిన్నంగా ఉండే అవకాశమే దాదాపుగా లేదు అని అనేక న్యాయ సమీక్షలు గతంలో ఉన్న అనుభవాలు చెప్పుతు ఉన్నాయి, మహారాష్ట్ర, బీహార్, కర్ణాటక,మద్రాస్ హైకోర్టు లుఇచ్చిన తీర్పులు సారాంశం లు గుణపాఠాలు మనకు ఉన్నాయి , అందుకే అప్పుడు తమిళనాడు రిజర్వేషన్లు 9వ షెడ్యూల్ చేర్చారు, అని ఆళ్ల రామ కృష్ణ ఓబీసీ మేధావుల ఫోరమ్ వ్యవస్థాపక చైర్మన్ పేర్కొన్నారు తెలంగాణ బీసీ రిజర్వేషన్లు 42%విద్య,ఉద్యోగ, స్థానిక ఎన్నికల్లో సాధించాలంటే ఆ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్డ్ లో చేర్చాలి అంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి అని వెంటనే పార్లమెంట్ ను సమావేశపరిచి లోకసభ, రాజ్యసభ ల్లో బిల్లు పాస్ చేసి రాష్ట్ర పతి తో సంతకం పెట్టిస్తేనే రెండు బిల్లులు అయిన 42 %బీసీ రిజర్వేషన్ల బిల్లులకు సార్థకత దక్కుతుంది లేదంటే బీసీల పరిస్థితి ఆగం ఐతది అని పేర్కొన్నారు,

**తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్య చరణ**

23-10-2025,రోజున రాజ్ భవన్ ముట్టడి, 25-10-2025, ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు, ఎస్సీ. ఎస్టీ,సంఘాలతో భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళిక,కోసం రౌండ్ టేబుల్ సమావేశం, 26-10-2025,ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ముందు ప్రదర్శన, 28-10-2025 న రాష్ట్ర బీజేపీ కార్యాలయం ముట్టడి, కేంద్ర మంత్రుల ఇళ్ల ముట్టడి కార్యక్రమం, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున చేపడుతాం ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని భిక్షపతి, కడబోయిన మల్లేష్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి, ఎర్రం సంజీవ్ రాష్ట్ర కార్యదర్శి, డోంగ్లి శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కొండపల్లి రజిత మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పులియ గారి సరితా అంబాదాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జ్యోతి గౌడ్ మహిళ కార్యదర్శి, సంతోషి మాత బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కలల్ నర్సింలు గౌడ్ బీసీ సంక్షేమ సంఘ%శీ% రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆవిర్భావం

**- 18న రాష్ట్ర బంద్ కు పూర్తి మద్దతు**

**- జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి**




**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 15:**
జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి నేతృత్వంలో బుధవారం కాచిగూడలో జరిగిన బీసీ సంఘాల ప్రతినిధుల సమావేశంలో 'బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ' ఆవిర్భావం జరిగింది. జేఏసీ చైర్మన్ గా దుండ్ర కుమారస్వామిని సమావేశంలో పాల్గొన్న యువజన నేతలు, కుల సంఘాల రతినిధులు, న్యాయవాదులు, ఆటో డ్రైవర్లు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, బీసీ ఉద్యోగుల, మహిళా సంఘాల ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం దారుణమని అన్నారు. హైకోర్టు ఇచ్చిన స్టేకు వ్యతిరేకంగా రాజ్యసభసభ్యులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలోని జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. 16న గురువారం జేఏసీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పూర్తి స్థాయిలో పనిచేయడానికి రాష్ట్ర స్థాయి జేఏసీ కమిటీని ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. జేఏసీని గ్రామ స్థాయి వరకు తీసుకువెళ్లి 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అగ్రకుల నేతలకు ఓటు ద్వారానే బీసీలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా, ఏ ఎన్నికలు జరిగినా జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ చేసి అగ్రకులాలకు రాజకీయమే లేకుండా చేస్తామని అన్నారు. బీసీల సంఘటిత శక్తి ఎలా ఉంటుందో అగ్రకులాల వారికి ఓటు ద్వారా చెబుతామని హెచ్చరించారు. బీసీల ఆత్మగౌరం, సమావన హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో బీసీ నేతలు రూబీన్ గౌడ్, శివాజీ, రాజేష్, శ్రీనివాస్, కృష్ణ, మహేష్, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ తొలి వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 17 నుండి రథయాత్రలు నిర్వహిస్తామని పార్టీ అధ్యక్షులు జిలకర రవికుమార్ ప్రకటన




**బషీర్ బాగ్ వెలుతురు 15 అక్టోబర్:**
తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ తొలి వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చైతన్య రథయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్, విశ్రాంత ఐఐఎస్ అధికారి కూనపు రెడ్డి హరిప్రసాద్( కొత్త రాజకీయ నాయకుడు) వెల్లడించారు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త క్రేటి విజయ రెడ్డి టి పి ఆర్ పి లో చేరింది ఆమెకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారాజ్యం పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వారు చెప్పారు కొత్త రాజకీయ చైతన్యం అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ఈ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఈ రథయాత్ర కొనసాగుతుందని అయన తెలిపారు యువత ముఖ్యంగా రాజకీయాల్లోకి రావాలని వారు పిలుపునిచ్చారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని మాట్లాడారు రాష్ట్రంలోని 5763 ఎంపీటీసీలు.566 జెడ్పిటిసిలు.12760 గ్రామపంచాయతీ స్థానాలలో తమ పార్టీ పోటీ చేస్తుందని వారు తెలిపారు.

టికెట్ల కేటాయింపులో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని. బీసీలకు 42 శాతం టికెట్లు కేటాయిస్తామని అన్నారు. సుప్రీంకోర్టు బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా తీర్పు ఇచ్చి హైకోర్టు స్టేను వెకెట్ చేయించాలని వారు విజ్ఞప్తి చేశారు కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి బండి సంజయ్ లు రాష్ట్ర గవర్నర్ బీసీ రిజర్వేషన్ల జీవో 9 ని ఆమోదించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు మహాత్మా జ్యోతి రావు పూలే. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరము నగరంలో ఈ రథయాత్రను ప్రారంభిస్తామని వారు వెల్లడించారు.

## ఘనంగా అబ్దుల్ కలామ్ స్ఫూర్తి అవార్డు ప్రదానోత్సవం





**వెలుతురు, హైదరాబాద్ అక్టోబర్ 15 :**
దేశ అంతరిక్ష ప్రయోగాలకు, దేశ రక్షణలకు ఎంతగానో అబ్దుల్ కలామ్ కృషి చేశారని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషాసంస్కృతిక సౌజన్యంతో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్.ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి ఏ/సి కాన్ఫిరెన్స్ హాలు నందు డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ జయంతి ఘనంగా జరిగింది. ముందుగా అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అబ్దుల్ కలామ్ స్ఫూర్తి అవార్డు గ్రహీతలు గంగాధర్ రెడ్డి, డాక్టర్ ఆమంచ అంజయ్య, లయన్ సాధు కృష్ణ కిషోర్, అను రుద్రారెడ్డి, సొంటే శ్రీనివాస్, లయన్ డాక్టర్ డి.చక్రధర్, జి.గురుప్రకాష్, డాక్టర్ ఎమ్.ఎస్.కె.షా, ఆలియా భాను, మేడిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ ముబీనా లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్, డాక్టర్ మునగా రామ మోహనరావు, ఉప్పల శ్రీనివాస గుప్త, కె.మురళీమోహన్ రాజు, డాక్టర్ ఎస్.రామచంద్రరావు, డాక్టర్ రాధా కుసుమ, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి దామోదర రాజనర్సింహ

### ఖర్గే త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి, కాంగ్రెస్ నాయకులు...

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి ఢిల్లీలోని ఖర్గే నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖర్గే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన ఉత్సాహంగా, సంతోషంగా కనిపించడం మాకు విశ్వాసం కలిగించిందని వారు పేర్కొన్నారు. మల్లికార్జున్ ఖర్గే త్వరగా కోలుకుని ప్రజా జీవితంలో తిరిగి చురుకైన పాత్రలో కొనసాగాలని ఆకాంక్షించారు. మల్లికార్జున్ ఖర్గే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వారిలో ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి తదితరులు యున్నారు.



## బీసీ రిజర్వేషన్ల సాధనకై 17న చలో రాజ్‌భవన్

**- చేతివృత్తి దారుల సమన్వయ కమిటీ పిలుపు**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుంది. కేంద్రం వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లును ఆమోదించాలని, పార్లమెంట్‌లో చట్టాన్ని తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఈ నెల 17న చలో గవర్నర్ కార్యక్రమం చేపట్టింది. దీనిలో వృత్తిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నది. ఆ పార్టీ నాయకులు, ఎంఎల్ఏలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా, బీసీలకు రిజర్వేషన్లు అమలుకాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నటున్నది. దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదాపడ్డాయి. ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లీగల్‌గా సుప్రీంకోర్టులో పోరాడుతూనే, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్య పరిష్కారమవుతుందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి , గౌరవ అధ్యక్షుడిగా కల్లెం సంపత్



**యాదగిరిగుట్ట , అక్టోబర్ 15 ( వెలుతురు )**
యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది యూనియన్ అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి ( ఆంధ్రజ్యోతి ), గౌరవ అధ్యక్షుడిగా కల్లెం సంపత్ ( సాక్షి ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం యాదగిరిగుట్టలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కమిటీ ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా యూనియన్ నూతన అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి( ఆంధ్రజ్యోతి) , కల్లెం సంపత్ ( సాక్షి ) లతోపాటు గౌరవ సలహాదారులుగా రాఘవుల అశోక్ కుమార్ ( ఈనాడు ), రాగి సహదేవ్ ( గ్రేటర్ డిజిటల్ న్యూస్ పోస్ట్ ), కైరంకొండ నవీన్ కుమార్ ( యాదగిరి న్యూస్ ), రాగి చంద్రశేఖర్ లు ఎన్నికయ్యారు . యూనియన్ ముఖ్య సమన్వయకర్తగా తండ జహంగీర్ నమస్తే తెలంగాణ, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా సిహెచ్ శేఖర్ ( ప్రజాపక్షం ) , ఆకుల గిరిబాబు ( ఆంధ్రప్రభ ) , ఉపాధ్యక్షులుగా పుట్ట హనుమంత్ సోలాపూర్ వెంకటేష్ , ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల మచ్చేందర్ ( ప్రజాతంత్ర ) , సెక్రటరీ జనరల్ గా ఏలూరీ విక్రమ్ ( ఈనాడు ), కోశాధికారులుగా ఆరుట్ల కిషోర్ కుమార్, డంగు నరేందర్, ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులుగా కొల్ల సందీప్ రెడ్డి , బి అమర్నాథ్ , కార్యవర్గ సభ్యులుగా సుక్కల సంజీవ, శిఖ సాయి కిషోర్ , కర్రే గణేష్ , మీస వెంకటేష్, ఓరుగంటి శివకుమార్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గం ప్రకటించింది.

## తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

**- బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి**



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 15**
ఇటీవల అకాల వర్షాలకు మార్కెట్లలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే టార్పాలిన్లు,గన్ని బ్యాగులు రైతులకు అందుబాటులో ఉంచాలి. బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు అవసరమైన మేరకు టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు రైతులకు అందుబాటులో ఉంచి సహకరించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి సూచించారు.బుధవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఎక్కడా నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ సందర్భంగా కోరారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం

**- ఏపీజే అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న మారేపల్లి మల్లారెడ్డి**



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 15**
రాష్ట్ర స్థాయిలో లీడ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయులుగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎన్నికైన సందర్భంగా, రవీంద్ర భారతి లో అవార్డు అందుకుంటున్న మల్లికార్జున స్కూల్స్ (చౌటుప్పల్ ) అధినేత మారేపల్లి మల్లారెడ్డి. కోమ్మాయిగూడెం గ్రామస్తులు, యువకులు, పెద్దలు, సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## సబ్సిడీపై వేరుశెనగ విత్తన పంపిణీ



**తిరుమలగిరి (సాగర్) వెలుతురు అక్టోబర్ 15:**
మండల పరిధిలోని బుధవారం నెల్లికల్ రైతు వేదిక నందు ఆహార నూనెల జాతీయ యంత్రాంగం పథకంలో భాగంగా వంద శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను హాలియా డివిజన్ సహ వ్యవసాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారి గంట హర్షిత ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం ప్రోత్సహయించి అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు తప్పనిసరిగ సాగు చేయాలని రైతు లకు తెలియచేసి వాటిలోని రకాలు అయినా కదిరి లేపాక్షి రకం వేరుశనగ విత్తనాల సాగులో తగు మెలకువలు పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడిని పొందవచ్చు అని అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ సభ్యులు ఏఈఓ లు, మండల రైతులు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**- నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.**

**- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 15**
మండల కేంద్రంలోనీ పిఎసిఎస్ సెంటర్ లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ ప్రభుత్వపు నిర్లక్ష్య ధోరణి వలన పండించిన పంట కొనుగోలు చేయక నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగానే రైతులు తీవ్రంగా నష్టపోయారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా రైతులకు కావాల్సిన కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని స్థితిలో ఉన్నారు.ముఖ్యమంత్రికి రాజకీయాలు తప్ప రైతుల బాధలు పట్టించుకునే పరిస్థితిలో లేదు.కేసీఆర్ హయంలో సీజన్ మొదలయ్యేకంటే ముందే కావలసిన వనరులు సమకూర్చేవాళ్ళం.అధికారులు, మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి కొనుగోలులో లోపాలు లేకుండా చూసేవాళ్ళం.కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్దతు ధర ఇవ్వకుండా రైతులను నష్టపోయేలా చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకుల కమీషన్ల పేరుతో మిల్లర్లు రైతుల నుండి దోచుకుంటున్నారు.కాంగ్రెస్ నాయకులు దళారులతో చేతులు కలిపి రైతుల నుండి దారుణంగా దోచుకుతింటున్నారు.ఎమ్మెల్యేలు, మంత్రులకు ముడుపులు ముడితే చాలు అన్నచందంగా ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వ తీరు.ప్రభుత్వం 2300 మద్దతు ధర ఇస్తే మిల్లర్లు మాత్రం రైతులకు 1500 ఇస్తున్నా మిల్లర్లను ఎందుకు ప్రభుత్వం హెచ్చరించడం లేదు.రేవంత్ రెడ్డి హయాంలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి రాష్ట్రంలో దాపురించింది.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచారు.కాంగ్రెస్ ప్రభుత్వం షరతులు లేకుండా రైతు పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలి.కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.కమీషన్లు, దోచుకుతినడం తప్పా కాంగ్రెస్ నాయకులు ఇంకో సోయి లేదు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేక అభివృధి కుంటుపడింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం. మాజీ ఎంపీపీ నీల దయాకర్. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు. మాజీ ఎంపిటీసీలు సాల్వేరు అశోక్, వేమవరం సుధీర్ బాబు, గోరిగే నరసింహ, జిల్లా నాయకులు బదూల రమేష్, ఎస్.కె చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, లవణం రాము, దుండగుల సమ్మయ్య, ఎండి అజాజ్, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, రాస వెంకటేశ్వర్లు, బుర్ర శ్రీశైలం, లవణము ఉపేందర్, ఎండి మోసబ్, నల్ల సైదులు, ఎండి అంజద్, వంగాల బాబు, గట్టు నరేష్, గణేష్, కలీం యాదయ్య, లింగయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీసీల 42% రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలి

**- బీసీ రిజర్వేషన్లపై బిజేపి కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 15**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై అంబేద్కర్ విగ్రహానికి ఆవేదనతో కూడిన వినతి పత్రం అందజేత.బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని రామన్నపేట మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో, బీసీ హక్కుల సాధన సమితి మండల కమిటి ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, ఎర్ర రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి దాన్ని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఆపడానికి ప్రయత్నం చేస్తూ, గవర్నర్ వద్ద ఉన్న బిసి బిల్లు పాస్ అవ్వకుండా చేసి,ఇప్పుడు హైకోర్టులో స్టే విధించినా బిజేపి ఎలాంటి ఉలుకుపలుకు లేకుండా బీసిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు హడావుడిగా అమలు చేశారని, మరి బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలు గడుస్తున్నా కొలిక్కి రాకుండా, మొండి వైఖరి ప్రదర్శిస్తూ ఉన్నదని, తక్షణమే బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని అన్ని బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18వ తారీఖున చేసే నిరసన ధర్నా , రాస్తారోకో కార్యక్రమాలను అన్ని బీసీ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ సీనియర్ నాయకులు వీరమల్ల.ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, భగవంతం, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, రచ్చ దయాకర్, ఊట్కూరి కృష్ణ, పెండెం రవీందర్, సల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయి

**- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం...**

**- యువ నాయకులు మీర్ జహీరుద్దీన్...**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారం చేపట్టిన కొద్దీ నెలల వ్యవధిలోనే ఆరు గ్యారెంటీలు, హామీ లను ఒకొక్కటిగా అమలు చేస్తూ పూర్తి స్థాయిలో మేనిఫెస్టోను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని, జూబ్లీహిల్స్ లో జరగబోయే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం అని న్యాల్కల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు మీర్ జహిరుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూరుస్తుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయం అని అన్నారు.

# 19న రామన్నపేటలో జరిగే యువ కమ్యూనిస్టుల సమ్మేళనం జయప్రదం చేయండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 15**
డిసెంబర్ 19న రామన్నపేట లో జరిగే యువ కమ్యూనిస్టుల సమ్మేళనం జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యాలయంలో నాయకులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై సమశీల పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు పోతున్న సిపిఎం ఆధ్వర్యంలో యువ కమ్యూనిస్టుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సమ్మేళనంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి సమగ్ర కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని యువత పెడదోరని పట్టకుండా సన్మార్గంలో పయనించే ఏవిధంగా దోపిడీ లేని సమాజంపై ప్రశ్నించేలా తీర్చిదిద్దడం కోసం సమాయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ హాజరవుతున్నారని మండల వ్యాప్తంగా యువ కమ్యూనిస్టులు అధిక సంఖ్యలో హాజరై జయపదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ల నరసింహ చారి,బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, ఎండి రషీద్, గొరిగే సోములు,నాగటి ఉపేందర్,వేముల సైదులు, గంటెపాక శివకుమార్, మునికుంట్ల లెనిన్, పులి బిక్షం, గుండాల ప్రసాద్, శానగొండ వెంకటేశ్వర్లు,మెట్టు శ్రవణ్ కుమార్, శానకొండ రామచంద్రం, బొడిగె వెంకటేష్, తుర్కపల్లి నరేష్, కంబాలపల్లి మత్స్యగిరి, ఎర్ర బిక్షపతి, పల్లె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్, బోరును త్వరగా మరమ్మతు చేసి ప్రజల అందుబాటులోకి తేవాలి

**- సంబధిత అధికారులకు జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి. రాములు విజ్ఞప్తి...**




**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో పాడైపోయిన వాటర్ ట్యాంక్ అంశంపై వివిధ వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి పురపాలక అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో "జాగో తెలంగాణ" రాష్ట్ర అధ్యక్షులు పి. రాములు నేత జహీరాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ లకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాములు నేత మాట్లాడుతూ ం ప్రజాధనంతో నిర్మించిన వాటర్ ట్యాంక్, బోరును త్వరగా మరమ్మతు చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని కోరారు. పట్టణంలో నిర్లక్ష్యానికి గురవుతున్న ప్రజా వనరులను కాపాడి, సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పికొట్టాలి

**- రాజకీయ నాటకీయ పరిణామాలు అన్నిటికి బిజెపియే కారణం.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్.**




**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 15**
బీసీ రిజర్వేషన్లను అమలు కాకుండా కుట్ర చేస్తున్న బిజెపి అవకాశవాద వైఖరిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతికి పంపి నెలలు గడుస్తున్న వాటిని ఆమోదించకుండా ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తూ ఎన్నికలను గందరగోళపరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపినా గవర్నర్ ఎందుకు సంతకం పెట్టలేదో రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు. గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని విమర్శించారు. బిజెపి గత కాలం నుండి రిజర్వేషన్లకు, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో జరిగే రాజకీయ నాటకీయ పరిణామాలకు బిజెపిని కారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్ష పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి బిజెపి ప్రభుత్వంపై పోరాటం చేయాలని అన్నారు. వెంటనే 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరిపి గ్రామాల్లో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఢిల్లీ స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వరద సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్ భావనలపల్లి బాలరాజు నాగటి ఉపేందర్ గొరిగెసోములు గాదె నరేందర్ తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, ఎండి రషీద్, మేడి గణేష్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానకొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి జితేందర్, కునూరు మల్లేశం,గుండాల ప్రసాద్, బొడిగె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్ హన్మంతరావుపేటలో ప్రేరణ కార్యక్రమం



**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 15 :**



నారాయణఖేడ్ నియోజకవర్గంలో బంగారు తల్లి ఫౌండేషన్ కోఆర్డినేటర్ సంతోష్ ఆధ్వర్యంలో బుధవారం హన్మంతరావుపేటలో గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన దేశానికి అందించిన సేవలు, స్ఫూర్తిదాయక జీవితం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కలాం గాఆలోచనలను తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుండ్లిక్, ఉపాధ్యాయులు వెంకట్రావు, భగవాన్ దాస్, విజయకుమార్, దేవి సింగ్, శ్రీకాంత్, దేవి సింగ్, సంజీవ్, అంజయ్య, లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో మహిళ ఆత్మహత్య

### - అప్పు వివాదమే కారణమా?



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. అప్పు వివాదం కారణంగా ఓ మహిళ ఉరివేసుకుని మృతిచెందింది. పూర్తి వివరాల ప్రకారం... జహీరాబాద్ పట్టణంలోని అల్లిపూర్, షేరీనగర్ కాలనీలో నివసించే కొత్త గొల్ల స్వప్న (వయసు 34) కుటుంబంలో విషాదం నెలకొంది. భర్త చింతలగట్టు రాజు ఎంఆర్ఎఫ్ కంపెనీలో ఉద్యోగి. భర్త గోల్డ్ లోన్ కట్టేందుకు ఇచ్చిన నాలుగు లక్షల రూపాయలను స్వప్న తనకు పరిచయం ఉన్న గుర్జువాడ ప్రాంతానికి చెందిన శంకర్ అనే వ్యక్తికి అప్పుగా ఇచ్చిందని సమాచారం. కొద్ది రోజుల తర్వాత స్వప్న, శంకర్ వద్ద నుంచి డబ్బులు అడగగా, "నువ్వు చచ్చిన డబ్బులు ఇవ్వను" అంటూ అవమానకరంగా మాట్లాడాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మనస్థాపానికి గురైన స్వప్న ఈరోజు ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై ఫిర్యాదు స్వీకరించిన జహీరాబాద్ టౌన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ కె.వినయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బిసి రిజర్వేషన్ బందుకు సిపిఐ సంపూర్ణ మద్దతు సిపిఐ జిల్లా నాయకులు చిరంజీవి

**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 15 :**



బీసీల సంఘాల పిలుపుమేరకు ఈనెల 18న పి పిలుపునివ్వడంతో ఈ బంద్ కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వివక్షత చూపుతుందన్నారు బీసీలకు 42 శాతం ఇవ్వాలన్నా బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్ల వివక్షత చూపుతుందన్నారు ఇప్పటికైనా జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలన్నారు ఈనెల 18న జరిగే బీసీ సంఘాల పిలుపులో బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు కోరాడు.

## జహీరాబాద్‌లో ప్రభుత్వ భూముల కబ్జా..

### - రైతుల ఆగ్రహం



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ప్రభుత్వ భూముల ఆక్రమణపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని రైతు బసంతపూర్ రమేష్ రెడ్డి, ఆయన తండ్రి నరసింహ రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని రంజోల్ గ్రామ సర్వే నెంబర్ 111లో కొందరు అక్రమార్కులు ప్రభుత్వ గ్రామకంఠ భూమిని కబ్జా చేసి, రైతుల పొలాలకు వెళ్లే రోడ్డును మూసేశారని వారు ఆరోపించారు. ఇటీవల అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించగా, మళ్లీ రోడ్డుపై కంచివేశారని వాపోయారు. భూ ఆక్రమణలపై న్యాయపరంగా పోరాడుతున్నామని, అధికారులు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని మండిపడ్డారు. కబ్జాలను తొలగించకుంటే రైతు ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

# సంగారెడ్డి జిల్లా కేజీబీవీ ఝూరసంగంలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహణ





**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
సంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం లో భాగంగా, కేజీబీవీ ఝూరసంగం లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ ఏడాది అంతర్జాతీయ బాలికా దినోత్సవం థీమ్ "Invest in Girls, Rights: Our Leadership, Our Well-being" (బాలికల హక్కులపై పెట్టుబడి – మన నాయకత్వం, మన శ్రేయస్సు) – నేపథ్యంలో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (DLSA) సెక్రటరీ సౌజన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జువెనైల్ జస్టిస్ యాక్ట్ మరియు పోక్సో యాక్ట్ వంటి బాలల రక్షణ చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు తమ కెరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, క్రమశిక్షణతో కష్టపడి చదవడం ద్వారా విజయాన్ని సాధించాలని ప్రేరేపించారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. లలిత కుమారి మాట్లాడుతూ ప్రతి బాలిక తనలోని శక్తిని గుర్తించి ధైర్యంగా ముందుకు సాగాలి. మహిళలు ప్రపంచంలో తమ భావోద్వేగ సమతుల్యతతో సమాజానికి శక్తి నిలవాలి. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్ణయించుకొని విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి భవిష్యత్తులో సమగ్ర అభివృద్ధి సాధించాలి. ఈ సంవత్సరం థీమ్ ప్రకారం బాలికల హక్కులపై పెట్టుబడి పెట్టడం అంటే భవిష్యత్తు సమాజ అభివృద్ధిలో పెట్టుబడి పెట్టినట్టే అని పేర్కొన్నారు.విద్య అనేది ఒక అమ్మాయి నీ మాత్రమే కాదు ఒక కుటుంబాన్ని ,ఒక సమాజాన్ని వెలిగించే శక్తి అని సూచించారు. కార్యక్రమంలో ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలియజేస్తూ మొక్కలు నాటడం, "నషా ముక్త భారత్ అభియాన్" పోస్టర్లను విడుదల చేయడం, అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ అంజమ్మ , ఝూరసంగం ఎస్ఐ క్రాంతి కుమార్ , కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నిర్మల , జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి , ఐసీడీఎస్ సూపర్వైజర్లు, స్కూల్ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.



# రక్తదానమే జీవమార్గం

## 49 సార్లు సేవచేసిన జీవనదాత డి. ఓంప్రకాష్



**సంగారెడ్డి జిల్లా :-**
నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్దా మండలం



ఉట్‌పల్లి గ్రామానికి చెందిన మారుతి, నాగమ్మ దంపతుల మూడవ కుమారుడు డోనగామ ఓంప్రకాష్ చిన్ననాటి నుంచే సేవామార్గాన్ని తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు. గ్రామ ప్రజలకు సేవ చేస్తూ తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ ముందుకు సాగారు. డి. ఓంప్రకాష్ ఎం.ఏ ఎకనామిక్స్, ఎం.ఏ సోషియాలజీ, ఎం.ఏ పొలిటికల్ సైన్స్, బిఎడ్, బి.ఎల్.ఎస్.సి, ఎం.పి.హెచ్.డబ్ల్యు, ఎల్.ఎల్.బి వంటి పలు ఉన్నత విద్యార్హతలు సాధించారు.
వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన ఇప్పటివరకు 49 సార్లు రక్తదానం చేసి అనేకమందికి కొత్త జీవం అందించారు. ప్రతి రక్తదానం వెనుక ఒక ప్రాణం నిలుస్తుందనే నమ్మకంతో, రక్తదానాన్ని తన సేవాధర్మంగా మార్చుకున్నారు. ప్రతి పుట్టినరోజు, ప్రతి ప్రత్యేక సందర్భాన్ని రక్తదానం ద్వారానే ప్రారంభించడం ఆయన ప్రత్యేకత. రక్తదానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ఈ మహాదానానికి ప్రోత్సహిస్తున్నారు. సమాజ సేవలో తన




విశేష కృషిని గుర్తిస్తూ, గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి ఆయనకు డాక్టరేట్ అవార్డు లభించింది. ప్రస్తుతం ఆయన ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.
మానవ హక్కుల పరిరక్షణ, రక్తదాన కార్యక్రమాలు, మరియు వివిధ సామాజిక సేవలతో ఆయన సమాజంలో మంచి పేరు సంపాదించారు. నిజమైన "రక్త వీరుడు", "జీవనదాత"గా నిలిచిన డి. ఓంప్రకాష్ యువతకు ఆదర్శం.



రక్తదానం ఒక మనిషి ప్రాణాన్ని కాపాడే మహా దానం. మనం ఇచ్చేది కేవలం రక్తం కాదు జీవితం. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి.డి. ఓంప్రకాష్



ఓంప్రకాష్ 49 సార్లు రక్తదానం చేయడంతో పాటు డాక్టరేట్ అవార్డు పొందడం హర్షణీయం. రక్తదానం, సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయంగా కూడా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను.గైనికాడి సురేష్.

## కాట శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని (డీసీసీ)ఎంపికపై అభిప్రాయ సేకరణ కార్యక్రమం

### - పటాన్చెరు నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు

**పఠాన్ చెరువు వెలుతురు అక్టోబర్ 15:**
కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎంపిక కార్యక్రమం అశోక్ నగర్ లోని సితార గ్రాండ్ హోటల్ లో నిర్వహించబడింది. సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ... జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగాయి. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ సెక్రటరీ సంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ జరిత గారు,జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతారావు గారు నాయకులతో సమీక్ష జరిపారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అభిప్రాయ సేకరణ డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోదయోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో






ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు.పార్టీ ఐక్యతను కాపాడుతూ, త్యాగం చేసిన, ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి



గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నాకా చౌరస్తాలో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలి ...

### బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్..

**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 15:**
కరీంనగర్ పట్టణంలోని నాకా చౌరస్తాలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలని బిజెపి



మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్

కోరారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.. భారత పదకొండవ రాష్ట్రపతి గా పనిచేసిన అబ్దుల్ కలాం అంతకుముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో ) లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1998 లో భారత దేశ పొక్రాన్. 2, అను పరీక్షల్లో కీలకమైన సంస్థగత , సాంకేతిక లో అబ్దుల్ కలాం కీలక పాత్ర పోషించారన్నారు. అందుకే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. అబ్దుల్ కలాం భావితరాలకు గుర్తుండిపోయేలా ఆయన విగ్రహాన్ని కరీంనగర్లో ఏర్పాటు చేయాలని అధికారులకు , ప్రజా ప్రతినిధులకు ఆయన ఈ సందర్భంగావిజ్ఞప్తి చేశారు.

## మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి ని ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 15:**
బుధవారం రోజున భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో తన క్యాంపు కార్యాలయంలో అబ్దుల్ కలాం గారి చిత్రపటాన్ని పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు, ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, ఉమామహేశ్వర్, రవీందర్, గిరీష్, జక్కి %ఘుఎఱ%, షేక్ అజర్, ప్రియ రాజ్ జస్వాల్, పూర్ణచందర్, జోసఫ్, రమేష్, శేఖర్, హితేష్, సుజాత, అభిషేక్, ఆదర్శ్, మోసిన్, అహ్మద్, తదితరులు పాల్గొనడం జరిగింది.ు

## యువత క్రీడలతో శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి..

**- కూకట్ పల్లి సిఐ సుబ్బారావు....**



**కూకట్ పల్లి అక్టోబర్ 15 వెలుతురు:**
యువత క్రీడలతో శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలని కూకట్ పల్లి సీఐ సుబ్బారావు అన్నారు. కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేర యువ భారత్ సభ్యులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో క్రీడలతో శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలని అన్నారు. యువతను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న మేరా యువభారత్ సభ్యులను అభినందించారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా బంగారు భవిష్యత్తును నిర్మించుకొనుటకు క్రీడా మైదానాలలో, గ్రంథాలయాలలో, విద్యాలయాలలో ఎక్కువ సమయం గడపాలి అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చందన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో అమ్మాయిలు కూడా క్రీడలపై మక్కువ పెంచుకొని క్రీడారంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, యువజన సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ ఊర చెరువునీ సందర్శించిన బిజెపి ప్రముఖులు



**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 15:**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని చౌటుప్పల ఊర చెరువు నీ బిజెపి ప్రముఖులు సందర్శించడం జరిగింది. ఈ యొక్క వర్షాకాలంలో లక్కారం చెరువు నిండి అలుగు ద్వారా చౌటుప్పల ఊర చెరువులోకి వర్షపు నీరు వచ్చి ఊర చెరువు నిండితే చౌటుప్పల పుర ప్రజలకు దహన సంస్కారాలకు సంబంధించినటువంటి స్థలం మునిగిపోయే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు కల్పించుకొని ప్రజలకు దహన సంస్కారాలకు శాశ్వత పరిష్కారం చూపెట్టగలరని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు చౌటుప్పల ప్రజల తోటి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నాం.అదేవిధంగా చౌటుప్పల ఊర చెరువు నిండి అలుగు పోస్తే వలిగొండ రోడ్డులో గల ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాల వలన బ్యాక్ వాటర్ పెరిగి చౌటుప్పల్ ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నందున ఆ యొక్క అక్రమ కట్టడాలను నిలుపుదల చేసి ప్రభుత్వ స్థలాన్ని రక్షించవలసిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ యొక్క కార్యక్రమంలో పుర అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య మున్సిపల్ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్ మారగోని గణేష్ బూత్ అధ్యక్షులు పాశం భరత్ ఎర్రగొని సత్యనారాయణ గుండె పల్లి వెంకటరెడ్డి పబ్బు నాగరాజు బి. మనోజ్ సిహెచ్. జగన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కలాం జయంతి వేడుకలు

**- విద్యార్థులకు రోజూ స్నాక్స్ ఇవ్వాలని టీచర్ల నిర్ణయం**

**యాదగిరిగుట్ట,అక్టోబర్15( వెలుతురు):**
రామన్నపేట మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి, దివంగత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం, ఉదాధ్యాయులు కలాం జీవితాన్ని, దేశానికి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో ప్రతీరోజు ఉదయం, సాయంత్రం 9వ, 10వ తరగతుల విద్యారు&థలకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నందున ఖాళీ కడుపులతో చదవడానికి విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పాఠశాల ఉపాధ్యాయులందరూ స్నాక్స్ అందివ్వడానికి ముందుకొచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెట్ ప్రధానోపాధ్యాయుడు దొడ్డి స్వామి, ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్ మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల, పాల్వంచ హరికిషన్, గాదె పారిజాత, అమరయ్య, గణెళిశ్ పాల్గొన్నారు.

# ఓటు చోరిపై సంతకాల సేకరణను ఉద్యమంగా చేపట్టాలి

**- కాట శ్రీనివాస్ గౌడ్**





**పఠాన్ చెరువు వెలుతురు అక్టోబర్ 15:**
ఓటు చోరీపై సంతకాల సేకరణకు పటాన్చెరు నియోజకవర్గంలో,కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్ హాజరైయ్యారు.ఓటు చోరీ పద్ధతిలోనే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఓటు చోరీపై జరుగుతున్న అవకతవకలను ఓటు తొలగింపు మొదలైన అంశాలను కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు స్థానిక ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# దుశ్శాసనులను మించిన మంత్రులు

**- మహిళలను అవమానించడం సరికాదు**

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం**




**హైదరాబాద్,అక్టోబర్15(ఆర్ఎన్ఎ):**
భర్తను కోల్పోయి బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామా, సీరియల్ అంటూ అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రుల తీరు దుశ్శాసనుడిని మించిపోయిందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎట్లయినా గెలవాలని మహిళలను అవమానించేలా ఘోరమైన సంస్కృతికి తెరలేపింది కాంగ్రెస్ అని ఆయన మండిపడ్డారు. ఇందిరా గాంధీ చనిపోతే చాలామంది కన్నీళ్లు పెట్టుకున్నారు మీ దృష్టిలో అది కూడా సీరియల్, డ్రామానేనా? అని ఆర్ఎస్పీ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ అన్న మాటలు చూస్తే.. ఇలాంటి మంత్రి కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా అని అనిపిస్తుంది. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామాలు చేయడం అందరికీ వచ్చు.. ఇది సినిమా కాదు సీరియల్ కాదు అనడం సరికాదు. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు చాలా మంది కన్నీళ్లు పెట్టారు.. అది కూడా డ్రామాలేనా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మాగంటి సునీత జామా మసీదు ఎదుట రోడ్డు మీద నిలబడి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచితే కేసు నమోదు చేశారు. ఆమె మసీదులోకి వెళ్లలేదు, రోడ్డు మీద నిలబడి ప్రచారం చేయడం ఏ రకంగా నేరం అవుతుంది. డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు చేయగానే వెంటనే మాగంటి సునీత మీద, ఆమె కూతురు చిన్న అమ్మాయి అక్షర మీద కేసు నమోదు చేశారు. అలానే ఇతరులు అని మెన్షన్ చేశారు.. ఎందుకంటే ఇంకెవరైనా బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో తిరిగితే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైల్లలో వేయాలని చూస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే అది ఒక డ్రామా, సీరియల్ అని అన్న పొన్నం ప్రభాకర్‌కు మహిళా కమిషన్ ఛైర్మెన్ నేరెళ్ల శారద నోటీసులు ఇచ్చారా? కేటీఆర్ మహిళలు బస్సులో ప్రయాణిస్తుంటే చేయని కామెంట్‌కు ఆయనకు నోటీసులు ఇచ్చి మహిళా కమిషన్‌కు వచ్చేదాకా పట్టుబట్టారు కదా.. ఇప్పుడు పొన్నం ప్రభాకర్‌కు నోటీసులు ఇవ్వరా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## ఓయూ డిస్టెన్స్ ఎంసిఎ పరీక్షలు ఖరారు

**హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):**
ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించే ఎంసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలకు ఓయూ వెబ్‌సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

## సుబేదారి మహిళా కాలేజీలో ఎంబిఎ,ఎంసిఎ సీట్ల భర్తీ

**హనుమకొండ,అక్టోబర్15( వెలుతురు):**
తెలంగాణ ఐసెట్- 2025 కన్వీనర్ విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా 2025-26 విద్యాసంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయం సుబేదారి యూనివర్సిటీ మహిళా కాలేజీలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు కొన్ని సీట్లు ఉన్నాయని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 17 నుంచి 21 వరకు స్పాట్ అడ్మిషన్ కోసం ఈ కళాశాలలో హాజరుకావచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్. సోజన్య తెలిపారు. సీట్ల ఖాళీల వివరాలు కాలేజీ నోటీసు బోర్డు బిణితిఇ.బి.నితిఇ.తిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, అడ్మిషన్లు టీజీఐసెట్-2025 సమన్వయకర్త మార్గదర్శకాలకు అనుగుణంగా ఇవ్వబడతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## జూబ్లీహిల్‌లో నామినేషన్ వేసిన మాగంటి సునీత

### కెటిఆర్, తలసాని తదితరుల హాజరు

**హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ తొలి సెట్ నామినేషన్ వేశారు. షేక్‌పేటలోని తహశీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు పద్మారావు, రావుల శ్రీధర్‌రెడ్డి, దీదీప్య రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్, సమీనా యాస్మిన్‌తో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఉప ఎన్నికల కోసం ఎన్నికల సంఘం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 21 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 22న నామినేషన్ల పరిశీలన, 24న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది. నవంబర్ 11న ఉప ఎన్నికల పోలింగ్ జరుగనుండగా.. అదే నెల 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు.




## కాకతీయలో ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్

**హనుమకొండ,అక్టోబర్15( వెలుతురు):**
కాకతీయ విశ్వవిద్యాలయం లోని బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు త్వరలో 'ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్' అమలులోకి తీసుకువస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం వెల్లడించారు. బుధవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డితో కమిటీ హాల్‌లో జరిగిన ప్రిన్సిపాళ్ల సమావేశంలో దీని గురించి చర్చించినట్లు ఆయన రామచంద్రం తెలిపారు

# పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానిస్తారా

**- మాగంటి సునీతను అవమానించేలా మంత్రులు మాట్లాడుతారా**

**- చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే**

**- కాంగ్రెస్, బిజెపిలు రాష్ట్రానికి చేసిందేమీ లేదు**

**- మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు**



**హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):**
భర్తను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా కాంగ్రెస్ మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ సంస్కృతి అని విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ గెలిచారని తెలిపారు. దురదృష్టవశాత్తూ గోపీనాథ్ చనిపోయారని... ఆ కుటుంబాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిపించాలని కోరారు. మాగంటి గోపీనాథ్‌కి పెళ్లికాని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఖంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ మంత్రులు మాగంటి సునీతని అవమానించే విధంగా నానా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. విజ్ఞత మరిచి, విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు విజ్ఞులని.. మంచి, చెడులని ఆలోచిస్తారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు హరీశ్‌రావు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పలువురు నేతలు బీఆర్ఎస్ లోకి చేరారు. హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలనే పలువురు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేసిందనేది ఒకసారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణకి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం చేశాయని విమర్శించారు హరీశ్‌రావు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి, చేసేదొకటని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ మొహబ్బత్‌కి దుకాణ్ అని అంటారని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటారని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది ఏమిటి..?.. హైడ్రా పేరిట పేదవారి ఇళ్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ..? అని ప్రశ్నించారు. బడా బాబుల ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదని నిలదీశారు. గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదకి సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటు చోరీ అంటున్నారని... జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాత్రం ఓటు చోరీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు హరీశ్‌రావు. 'జూబ్లీహిల్స్‌లో భర్తను కోల్పోయిన సునీతని ఒడగొట్టాలని.. 20 వేల దొంగ ఓట్లను కాంగ్రెస్ కూడగట్టింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని అన్నారు. ప్రతి అక్కకు, చెల్లెకు కాంగ్రెస్ రూ.55,000 బాకీ పడింది. జూబ్లీహిల్స్‌లో మహిళలకు ఒక్కొక్కరికీ రూ.55,000 ఇచ్చి రేవంత్‌రెడ్డి సర్కార్ ఓటు అడగాలన్నారు. వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇస్తా అన్నారని.. ఇవ్వకుండా మోసం చేశారు. ఒక అవ్వకు, తాతకు రూ.44,000 రేవంత్‌రెడ్డి బాకీపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిందేముంది.. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టుడు తప్ప అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రతి బస్తీకి బస్తీ దవాఖాన పెట్టారు. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలని కేసీఆర్ ఏర్పాటు చేశారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మందులు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో గర్భిణులు డెలివరీకి పోతే ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి ఆటోలో ఇంటికాడ దిగబెట్టాం. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో బతుకమ్మ చీరలు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇవ్వట్లేదు. కేసీఆర్ హయాంలో 20,000 లీటర్ల నీళ్లు ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి నల్లా బిల్లు వసూలు చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో గరీబోళ్లకి నీళ్లు ఉచితంగా ఇచ్చాం. భాగ్యనగరంలో నల్లా సమస్యలు పెరిగాయి. అధికారులు నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్‌ని జూబ్లీహిల్స్ ఎన్నికలో ఓడిస్తేనే బుద్ధి వస్తుంది' అని హరీశ్‌రావు విమర్శించారు. 'తెలంగాణలో ఆరు గ్యారెంటీలని 100 రోజుల్లో అమలు చేస్తామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇప్పుడు ఆరు గ్యారెంటీలని పూర్తిగా అమలు చేయడం లేదు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడమే కష్టం. భర్తను కోల్పోయిన ఆడబిడ్డను మీరందరూ దీవించాలి. బీజేపీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటుంది. కానీ గోదావరి పుష్కరాలకు.. ఆంధ్రప్రదేశ్‌కి రూ.100కోట్లు ఇచ్చి తెలంగాణకు గుండు సున్నా ఇచ్చింది. ఇది సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ ఎలా అవుతోంది..?. తెలంగాణ నీటిని దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకి బీజేపీ ప్రభుత్వం మద్దతిస్తోంది. అనుమతులు ఇస్తోంది. తెలంగాణకు ఏమి ఇస్తున్నారో బీజేపీ నాయకులు చెప్పాలి. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజీని కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు. 'తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీలను గెలిపిస్తే.. రాష్ట్రానికి మీరు చేసిన మంచి ఇదేనా. గోధుమలకు రూ.2,585, వడ్లకు రూ.2,369 ఇస్తున్నారని... గోధుమలకు ఓ నీతి వడ్లకు మరో నీతి ఉంటుందా..?. అన్నారు. 2014లో బీజేపీ అధికారంలో వచ్చిన నాడు గోధుమలకు, వడ్లకు రూ.1400 మద్దతు ధర ఉండేది. గోధుమలకు మద్దతుధర పెంచి వడ్లకు పెంచకపోవడం తెలంగాణ రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. కాంగ్రెస్‌కి నిజాయితీ ఉంటే బాకీ కార్డు పంపిస్తాం. మీరు పడ్డ బాకీని చెల్లించి జూబ్లీహిల్స్‌లో ఓటు అడగాలని పేర్కొన్నారు. తెలంగాణ గొంతు నొక్కడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. ఆడపిల్ల పెళ్లికి కల్యాణలక్ష్మి, గర్భిణులకి కేసీఆర్ కిట్టు ఇచ్చాం. రూ.2000ల పెన్షన్ ఇచ్చి అవ్వాతాతల గౌరవం పెంచాం. షీ టీమ్స్‌తో ఆడపిల్లల భద్రత పెంచాం. కాంగ్రెస్‌వి మొసలి కన్నీళ్లు, ఆపద మొక్కులు తప్పా ప్రజల సంక్షేమం పట్టదని విమర్శించారు.

## తేజస్వి యాదవ్ కు కష్టకాలమేనా



**పాట్నా, అక్టోబరు 15, (వెలుతురు)**

త్వరలోనే బీహార్ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జెడి కలిసి పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయి. అధికార పార్టీ తప్పులను ఎక్కడికక్కడ ఎండగడుతున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే తాను ముఖ్యమంత్రి అవుతానని తేజస్వి ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో ఆయన ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. పైగా తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, తల్లి రబ్రీదేవి ముఖ్యమంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండడం తేజస్వి యాదవ్ కు కలిసి వస్తుందని అక్కడ మీడియా ప్రచారం చేస్తోంది.ఇన్ని సానుకూల అంశాలు ఉన్న నేపథ్యంలో తేజస్వి యాదవ్ కు ఒక్కసారిగా షాక్ తగిలింది. అతడి తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఏకంగా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. ఎందుకంటే లాలూ ప్రసాద్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు ఐ ఆర్ సి టి సి స్కాం జరిగింది. ఆ స్కాంలో లాలు కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది. అదే కాదు విచారణకు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. దీంతో లాలూ ప్రసాద్ యాదవ్ వీల్ చైర్ లోనే విచారణకు హాజరయ్యారు.ఎన్నికల ముందు ఇలా జరగడంతో ఆర్జెడిలో ఒక్కసారిగా కుదుపు మొదలైంది. ప్రచారంలో దూసుకుపోతున్న ఆ పార్టీకి ఈ వ్యవహారం ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి అధికారంలోకి వచ్చి.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని తేజస్వి యాదవ్ భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఆయన ఒకటి అనుకుంటే.. ఢిల్లీ కోర్టు మరొకటి చేసింది. దీంతో ఆ పార్టీ శ్రేణులు ఒకసారిగా నిర్వేదంలో పడిపోయారు..ఆర్జెడి నాయకులు ఐఆర్సిటిసి స్కాం విషయంలో మాట్లాడేందుకు ఇష్టపడడం లేదు. రాజకీయంగా తమను దెబ్బ కొట్టడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని.. దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నదని ఆర్జెడి నేతలు ఆరోపిస్తున్నారు. తేజస్వి యాదవ్ కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.. మరోవైపు బిజెపి నేతలు ఈ వ్యవహారంపై స్పందించారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని.. ఇందులో రాజకీయ కుట్రలకు ఎటువంటి అవకాశం లేదని చెబుతున్నారు. విచారణలో అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్పష్టం చేస్తున్నారు. కుంభకోణాలకు పాల్పడిన పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని వారు అంటున్నారు. మరోవైపు ఐఆర్సిటిసి స్కాం విషయంలో ఏవైనా సంచలన నిజాలు కనుక బయటికి వస్తే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఆర్ జె డి కి ఉండదని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

## కవితది ఉద్యమ పార్టీయేనా..

**హైదరాబాద్, అక్టోబరు 15, (వెలుతురు)**



కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో భవిష్యత్ కార్యాచరణపై ఆమె తన సన్నిహితులతో చర్చించినట్లు తెలిసింది. తనను బీఆర్ఎస్ లోకి తిరిగి తీసుకోవాలని ప్రయత్నించినా తాను చేరబోనని ప్రకటించిన కవిత ప్రస్తుతం పూర్తి స్థాయి జాగృతి నేతగా మారిపోయారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించినా ఆమోదించకపోయినా ఆ పదవి లేనట్లుగానే ఉన్నారు. ఇప్పుడు తెలంగాణ జాగృతిని బలోపేతం చేసుకునేందుకు కార్యవర్గాన్ని నియమించుకుంటూ వెళుతున్నరు. . జిల్లాల వారీగా క్షేత్రస్థాయిలో క్యాడర్ ను రెడీ చేసుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకూ ఆమె జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించలేదు. అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోటీకి కూడా దూరంగా ఉన్నట్లు కనపడుతుంది.తెలంగాణ జాగృతిలో ముఖ్యమైన నాయకులు ఎన్నికల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి పోటీ చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవవచ్చని వారు అంచనా వేసుకుని కవిత వెంట తిరుగుతున్నారు. అదే సమయంలో తెలంగాణ జాగృతి సంస్థలో పదవులన్నింటినీ మైనార్టీలు, గిరిజనులకే కేటాయిస్తున్నారు. ప్రధాన పదవుల్లో వారినే నియమిస్తుండటంతో కవిత లక్ష్యం వేరేలా ఉందా? అన్న సందేహం తలెత్తుతుంది. ఇంత కాలం వారికి ఏ పార్టీలోనూ రాజకీయ ప్రాధాన్యత దక్కడంలేదని అంటున్నారు. అందుకే తాను ప్రాధాన్యం ఇస్తున్నానని కవిత చెబుతున్నప్పటికీ బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కోసం తాను పని చేస్తానని కల్వకుంట్ల కవిత పదే పదే ప్రకటించుకుంటున్నారు. అయితే తెలంగాణ జాగృతి సంస్థను కేవలం ఉద్యమ సంస్థగానే ఉంచుతారా? రాజకీయ పార్టీగా ప్రకటిస్తారా? అన్న చర్చ వారి అనుచరుల్లో ప్రారంభమయింది. ఇప్పటి వరకూ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు చేస్తున్నారే తప్పించి బీఆర్ఎస్ నాయకత్వంపై మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. అలాగని గత కొద్ది రోజుల నుంచి హరీశ్ రావు, సంతోష్ రావు వంటి వారిపై కూడా విమర్శలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ విషయాలన్నీ బేరీజు వేసుకుని కల్వకుంట్ల కవితకు తిరిగి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి పిలుపు వచ్చే అవకాశముందని అంటున్నారు. రాజకీయ పార్టీగా ప్రకటించి ఉంటే కల్వకుంట్ల కవితపై కొంత నమ్మకం ఉండేదని, అలా కాకుండా ఇంకా ఉద్యమ సంస్థగానే ఉంచడంతో బీఆర్ఎస్ వ్యూహంలో భాగంగానే జరుగుతుందా? అన్న అనుమానాలు మాత్రం అందరిలోనూ కలుగుతున్నాయి.

## 28మంథనిలో ఘనంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**-ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు**

**మంథని అక్టోబరు 15, (వెలుతురు)**

మంథనిలో మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని బుధవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని రాజ గృహాలో మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అబ్దుల్ కలాం జయంతి సందర్బంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వచ్చే జయంతి వరకు అబ్దుల్ కలాం విగ్రహన్ని మంథని లో పెట్టిస్తాను అని ఫోన్ ద్వారా కార్యకర్తలకు నాయకులకు తెలపటంతో బిఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యకం చేశారు.ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్,వేముల లక్ష్మణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్ యాదవ్, జంజర్ల శేఖర్.మాజీ ఎంపీటీసీ వేల్పుల గట్టయ్య,మంతెన లక్ష్మణ్,పుప్పాల తిరుపతి, ఆకుల రాజబాబు,గుర్రం సదానందం, అమ్ముకుట్టి మల్లేష్,ఎస్కేబాబా, జంజర్ల మురళి మోహన్,ఇర్ఫాన్. అసిఫ్ ఖాన్,పోలు కనకరాజు, చిలుక సరయ్య,మబ్బు నాగరాజు, బోనాల నరేందర్,దాసరి దర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల అభివృద్ధికి..రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

**- జూబ్లీహిల్స్‌లో సునీత నామినేషన్‌లో పాల్గొన్న కెటిఆర్**

**- జూబ్లీహిల్స్ నుంచి బిఆర్ఎస్ విజయయాత్ర అన్న కెటిఆర్**



**హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):**

జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీలు, ఇద్దరు వ్యక్తుల మధ్య జరుగుతున్న ఎన్నిక కాదని.. పదేండ్ల అభివృద్ధి, పాలనకి.. రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పదేళ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నికగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని.. ఆమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారన్నారు. లక్షల మంది రైతన్నలు ఈమె గెలుస్తుందని ఆశిస్తున్నారని తెలిపారు. ఆ తర్వాతే తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతి యువకులు ఎదురు చూస్తున్నాన్నారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలవాలని, ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు కోరుకుంటున్నారన్నారు. మూతపడుతున్న బస్తీ దావఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలందరూ చూస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదని.. కేసీఆర్ కట్టిన హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారని.. ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకుండా దారుణంగా వారిని అవమానపరిచిన మైనార్టీలు, ఈ ఎన్నికను రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నట్లుగా చెప్పారు. తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని, ఈ అంశంలో గుణపాఠం చెప్పడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారని.. దళితబంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారని.. తమ అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నదని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నదన్నారు. మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నదని.. అన్ని వర్గాల మద్దతుతో, అండతో మా పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నారన్నారు. రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మా పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి ఒక్కరికి, నియోజకవర్గానికి విశేషమైన సేవలు అందించిన నాయకుడు గోపీనాథ్ అన్నారు. హైదరాబాద్ నగరంలో అన్ని నియోజకవర్గాల్లో మా పార్టీ గెలుపొందిందంటే, అప్పటి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గోపీనాథ్ కృషి కూడా ఉందని.. గోపీనాథ్ అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయించి, ఆయన సతీమణి సునీత గోపీనాథ్ గారికి టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. సునీతకు సహాయం కోసం పార్టీ కీలక నాయకులంతా పనిచేయాలని కేసీఆర్ ఆదేశించారని.. అందరి ఆశీర్వాదాలతో సునీత ఎన్నికల్లో గెలువబోతున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

**- ఖరారు చేసిన బిజెపి అదిష్టానం**



**హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. లంకల దీపక్‌రెడ్డి పేరు ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో ఇప్పటికే దూసుకు పోతున్నారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపినాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది. ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది.

## జూబ్లీహిల్స్‌లో సాకులు వెదుకుతున్న బిఆర్ఎస్

**- ఓటమి భయంతో ముందే కుంటిసాకులు: శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,అక్టోబర్15( వెలుతురు):**

జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతో బిఆర్ఎస్ రకరకాల ప్రచారాలు చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.దేశంలో ఓట్ల చోరీ జరిగిందని చెప్పిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే బీఆర్ఎస్ నేతలు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితా తయారు చేసిందే గత బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రామరాజ్యమని అభివర్ణించారు. తెలంగాణలోని ప్రజలందరూ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రుల మధ్య వివాదాలు లేవని స్పష్టం చేశారు. తాను సీనియర్ కాంగ్రెస్ వాదినని చెప్పుకొచ్చారు. తనకి నీచ రాజకీయం చేసే శక్తి లేదు.. యుక్తి అంతకన్నా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను పార్టీని నమ్ముకొని ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లో బుధవారం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. పార్టీని నమ్ముకోకుండా అటు, ఇటు పోయే వ్యక్తిని తాను కాదని స్పష్టం చేశారు. తాను పార్టీని బలోపేతం చేసే వ్యక్తినని చెప్పుకొచ్చారు.

## రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

**సంగారెడ్డి,అక్టోబర్15( వెలుతురు):**

ఎదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని కేతావత్ శర్మన్ నాయక్ (55) అనే వ్యక్తి మృతి చెందారు. సంఘటన చిలిపిచెడ్ మండలం సోమక్కపేట్ శిలంపల్లి రోడ్ మార్గంలో జరిగింది. ఎస్సై నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. రహీంగూడ తండా గ్రామపంచాయతీ పరిధిలోని అంబర్య తాండకు చెందిన కేతావత్ శర్మన్ నాయక్ (55) శిలాంపల్లి నుండి తన ఇంటికి వస్తున్న మార్గమధ్యంలో రెండు బైకులు ఢీకొని శర్మన్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందారు. సోమక్కపేట గ్రామానికి చెందిన బందెల్లి, గంగిరెద్దుల గూడెంకు చెందిన శ్రీనుకు గాయాలు కాగా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.మృతున్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింలు తెలిపారు.

## పరకామణి దొంగలు బయటకు వస్తారు: భాను ప్రకాశ్

**తిరుపతి,అక్టోబర్15( వెలుతురు):**

వైకాపా హయాంలో తిరుమలలో నిబంధనలు అతిక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరించారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. పరకామణి వ్యవహారం ఇందులో భాగమన్నారు. తిరుమలను తమ ఆదాయవనరుగా మార్చుకుని శ్రీవారికే శఠగోపం పెట్టారని మండిపడ్డారు. వారి పాపం పండిందని అన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తితిదే ఛైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి చేయకూడని పనులన్నీ చేశారని ఆరోపించారు. 2023లో పరకామణి కేసును పక్కదారి పట్టించారు. కేసును లోక్ అదాలత్‌కు పంపడంలో భూమన కీలకపాత్ర పోషించారు. అధికారులపై తీవ్ర ఒత్తిడితో లోక్ అదాలత్‌లో రాజీ చేయడం దారుణం. హుండీని దోచేసిన వ్యక్తి ఆస్తులను బలవంతంగా రాయించుకున్నారు. పరకామణి కేసులో అసలు పాత్రధారులు త్వరలో బయటపడతారని పేర్కొన్నారు. ఇందులో ఎవరెవరి పాత్ర ఉందన్నది త్వరలో తేలుతుందన్నారు.

# వేములవాడ ప్రణాళికలో గందరగోళం

**కరీంనగర్, అక్టోబరు 15, (వెలుతురు)**

తెలంగాణలో దేవాలయాల పునర్నిర్మాణం అంటేనే రాజకీయాలు, భక్తుల మనో భావాలు ముడిపడి ఉంటాయి. గత ముఖ్యమంత్రి కేసీఆర్.. యాదగిరిగుట్టను యాదాద్రిగా పునర్నిర్మించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అన్నింటిని ప్రణాళికాబద్ధంగా అధిగమిస్తూ ముందుకు సాగారు. చివరకు పూర్తి చేశారు. అయితే తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి వేములవాడ ఆలయ అభివృద్ధికి పూనుకున్నాడు. కానీ యాదగిరి తరహాల్లో కాకుండా అడ్డదిడ్డంగా సాగుతున్నాయి. దీంతో మంచి పేరు వస్తుందనుకున్న కాంగ్రెస్ సర్కార్‌కు ఆదిలోనే ఆటంకాలు తప్పడం లేదు.బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు(కేసీఆర్) హయాంలో యాదగిరిగుట్టను దాదాపు రూ.1,600 కోట్లతో అభివృద్ధి చేశాడు. మొత్తం రూపురేఖలే మార్చేశాడు. అథారిటీ ఏర్పాటు చేసి, తన ఆధీనంలోనే పనులు జరిగేలా చూశాడు. గుట్ట కింద పుష్కరిణి, కల్యాణమండపాలు, విల్లాలు లాంటివి కట్టి ఆధునికంగా తీర్చిదిద్దాడు. ముఖ్యంగా బాలాలయం నిర్మించి, విగ్రహాలను తరలించి, పూజలు ఆగకుండా పునర్నిర్మాణం చేశాడు. ఇది శాస్త్రోక్తంగా అభినందనీయం. ఇదే సమయంలో స్తంభాలపై తన చిత్రాలు, పథకాల ప్రకటనలు పెట్టడం రాజకీయ రంగు పులుముకుంది. భక్తుల సదుపాయాలు కొన్ని చోట్ల లోపించాయి, నాణ్యత సమస్యలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. పేదల దేవుడిని ధనికుల స్థలంగా మార్చేశాడన్న విమర్శలు వచ్చాయి. ప్రారంభోత్సవాన్ని పార్టీ కార్యక్రమంగా చేశాడు, గవర్నర్‌ను అవమానించినట్లు జరిగింది. అయినా, మొత్తంగా చూస్తే సంకల్పం బలంగా ఉండటంతో పని సాఫీగా సాగింది.కేసీఆర్ యాదగిరిగుట్టపై ఫోకస్ పెట్టి, వేములవాడ, భద్రాచలం లాంటి శైవ%-%వైష్ణవ క్షేత్రాలను పట్టించుకోలేదు. వేములవాడకు ఏటా వంద కోట్ల చొప్పున రూ.500 కోట్లు ఇస్తానని చెప్పాడు. భద్రాచలం రాములవారి కళ్యాణినికి ముత్యాల తలంబ్రాలు తీసుకువెళ్లి మరచిపోయాడు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించింది. ఇది




మంచిపరిణామం. ప్రభుత్వానికి ప్లస్ అవుతుంది. కానీ అమలులో గందరగోళం ప్రధానం. బాలాలయం కట్టకుండా భీమేశ్వరాలయంలోకి మూర్తులను మార్చడం శృంగేరి పీఠం సలహా పేరిట జరుగుతోంది. కోడె మొక్కులు ఎక్కడ చెల్లించాలని భక్తులు గందరగోళపడుతున్నారు. స్థానికులు, రాజకీయవేత్తలు అభ్యంతరాలు చెబుతున్నారు. ఈవో ఒక మాట, కమిషనర్ మరొకటి, లోకల్ నాయకులు ఇంకోటి %-% ఎవరికీ స్పష్టత లేదు. ఇప్పుడు ఎల్‌ఈడీ స్క్రీన్లు పెట్టి శివయ్య దర్శనం కల్పిస్తామంటున్నారు. గర్భాలయంలో శివయ్యకు పూజలు ఆగవంటున్నారు.అభివృద్ధి పేరిట రోడ్ విస్తరణకు వందకు పైగా భవనాలు కూల్చేశారు. నెలన్నర గడిచినా టెండర్లు లేవు, పనులు మొదలు కాలేదు. శిథిలాల మధ్య వ్యాపారులు తలపట్టుకుని కూర్చున్నారు. ఇది ప్రణాళిక లోపానికి నిదర్శనం.

*- ముందు కూల్చి, తర్వాత ఆలోచన..*

ఆలయ అభివృద్ధి పట్టించుకోవాల్సిన బాధ్యత మంత్రి కొండా సురేఖది. కానీ ఆమె వరంగల్‌పై ఫోకస్ పెట్టింది. మేడారం సమ్మక్క, సారలమ్మ భద్రకాళి గుడి సమస్యలపైనే దృష్టి పెడుతున్నారు. దీంతో చివరకు సీఎం రేవంత్‌రెడ్డి కూడా మంత్రి తీరుపై సీరియస్ అయ్యారు. రేవంత్ ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో అడుగు వేసింది కానీ, అమలు దిక్కుతెలియకుండా సాగుతోంది. యాదగిరిగుట్టలా స్పష్టత, శాస్త్రోక్తం పాటిస్తే భక్తులు సంతోషిస్తారు. ఇప్పుడు సరిచేసుకుంటే మంచి పేరు వస్తుంది, లేకపోతే మరిన్ని విమర్శలు, ఇబ్బందులు తప్పవు.

# ముంచుకొస్తున్న మరో మహమ్మారి



**టోక్యో, అక్టోబరు 15, ( వెలుతురు)**

కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. అందువల్ల ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మొదటి నుండి చర్యలు ప్రకటించారు. జపాన్‌లో 4,000 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. చాలా చోట్ల పాఠశాలలు మూసివేశారు. జపాన్‌లో ఫ్లూ రోగులు కొత్త కాదు, కానీ ఈ సంవత్సరం వారు పెరిగే సీజన్ కంటే చాలా ముందుగానే సమస్య తలెత్తింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వ్యాప్తి సాధారణం కంటే ఐదు వారాల ముందుగానే వచ్చింది, ఇది ఆసియా అంతటా వైరస్ వ్యాప్తి నమూనాలో మార్పును సూచిస్తుంది.ముందు జాగ్రత్త చర్యగా వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులను కోరింది. ఈ కేసుల ప్రారంభ పెరుగుదల ఆసుపత్రి వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్యులు హెచ్చరించారు. దీనిని కాలానుగుణ ఫ్లూ వ్యాప్తి అని పిలుస్తున్నప్పటికీ, దాని తీవ్రత, సమయం భారతదేశంతో సహా ఇతర దేశాలకు హెచ్చరిక గంటలు లేవనెత్తాయి. ఎందుకంటే శీతాకాలం సమీపిస్తోంది, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి.అధికారుల ప్రకారం జపాన్‌లోని 47 ప్రిఫెక్చర్లలో 28 చోట్ల కేసుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా టోక్యో, ఒకినావా, కగోషిమాలో మరిన్ని కేసులు కనుగొన్నారు. అక్కడ 130కి పైగా పాఠశాలలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తాత్కాలికంగా మూసివేశారు. వైద్యుల ప్రకారం ఈ సంవత్సరం వ్యాప్తి అనేక కారణాల వల్ల మరింత తీవ్రంగా మారింది. ఇందులో ఫ్లూ వైరస్ విభిన్న జాతి కూడా ఉంది, ఇది మునుపటి కంటే శక్తివంతమైనదని చెబుతారు. అలాగే కోవిడ్-19 మహమ్మారి సమయంలో సంవత్సరాల తరబడి తక్కువ సంపర్కం కారణంగా రోగనిరోధక శక్తిలో హెచ్చుతగ్గులు కూడా కేసుల సంఖ్య పెరగడానికి ఒక కారణం. అదనంగా క్రమరహిత వాతావరణం కూడా వైరస్ వ్యాప్తిని పెంచుతోంది. వైద్యులు కూడా దీనికి కారణం ఫ్లూకు వ్యతిరేకంగా టీకాలు వేయడం తగ్గడమేనని ఆపాదించారు. మహమ్మారి తర్వాత చాలా మంది నిర్లక్ష్యంగా మారారు, వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడానికి సమయం తీసుకోరు, దీనివల్ల వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రస్తుతానికి ఇది జరిగే అవకాశం లేదు. ఎందుకంటే ఇది సీజనల్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారి ఇది ప్రధానంగా %ఎ3చీ%2 అనే జాతి వల్ల వస్తుంది, దీనిని అధ్యయనం చేశారు. అలాగే శాస్త్రవేత్తలు ఇది కచ్చితంగా ఒక హెచ్చరిక అని అంటున్నారు. అందువల్ల నిరంతర పర్యవేక్షణ, టీకాలు వేయడం చాలా అవసరం. వృద్ధులు, పిల్లలు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు టీకాలు వేయించుకోవాలని వైద్యులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు.

# నోబెల్ వారికే ఎందుకొస్తాయి...

**న్యూఢిల్లీ, అక్టోబరు 15, ( వెలుతురు)**

ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు నోబెల్ బహుమతి. మానవాళికి అత్యుత్తమ సేవా అందించిన వ్యక్తులకు, సంస్థలకు ఈ నోబెల్ బహుమతిని అందిస్తారు. చేయడానికి చెందిన ప్రఖ్యాత శాస్త్రవేత్త, పారిశ్రామికవేత్త అయిన ఆల్ఫ్రేడ్ బెర్నడ్ నోబెల్ 1867లో డైనమైట్‌ను కనుగొన్నారు. దీని ద్వారా ఆయన అత్యధికంగా డబ్బులు సంపాదించారు. అయితే ఆయన కనుగొన్నది డైనమైట్ దేనినైనా విధ్వంసం చేస్తుంది. తాను కనుగొన్నది విధ్వంసం చేసేది అని బాధపడ్డాడు. నీతో 1896లో ఆయన మరణించే ముందు తన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని ఓ ట్రస్ట్‌కు రిజర్వ్ చేశాడు. ఈ డబ్బు పై వచ్చే వడ్డీతో మానవాళికి ప్రయోజనకరమైన కృషి చేసిన వారికి బహుమతులు ఇవ్వాలని తన వీలునామాలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 1900వ సంవత్సరంలో నోబెల్ పేరు మీద ఫౌండేషన్ స్థాపించారు.1901 లో మొదటిసారి నోబెల్ బహుమతిని ప్రదానం చేశారు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు ఎక్కువ శాతం యూదులకు మాత్రమే నోబెల్ శాంతి బహుమతులు వస్తున్నాయి? అలా ఎందుకు?నోబెల్ బహుమతి చరిత్రను పరిశీలిస్తే సుమారు 22 శాతం వరకు యూదులకే వచ్చింది. ప్రపంచ జనాభాలో యూదుల శాతం 0.2 శాతం మాత్రమే. కానీ వారి నిష్పత్తి కంటే 100 రేట్లు ఎక్కువగా బహుమతులు గెలుచుకోవడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. యూదుల్లో విద్యకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. చిన్నప్పటి నుంచే చదవడం, రాయడం వంటివి నేర్చుకుంటారు. మిగతా వారి కంటే వీరిలో అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉంటుంది. ప్రపంచంలో యూదులు ఏదైనా అధ్యయనం చేస్తే అది పక్కాగా ఉంటుంది. ప్రతి విషయాన్ని వారు గుడ్డిగా నమ్మరు. దానిపై పరిశోధనలు చేసి అసలు విషయం తెలుసుకుంటారు. విమర్శనాత్మకంగా ఆలోచన చేసి సరికొత్త ఆవిష్కరణలకు ప్రయత్నిస్తారు.సమాజంలో యూదుల బహిష్కరణ ఎక్కువగా ఉంటుంది. 2000 సంవత్సరాలుగా వీరు ప్రపంచవ్యాప్తంగా చెల్లా చెదురయ్యారు. ఇలా ఎక్కువగా వివక్షకు గురి కావడంతో కసి పెంచుకొని అనుకున్నది సాధించేలా ముందుకు వెళ్తారు. యూదులకు ఒకచోట ఉండడం అసలు ఇష్టం ఉండదు. సాంప్రదాయ వృత్తులకు వీరు దూరంగా ఉండి ఎక్కువగా జ్ఞానం పైనే దృష్టి పెడతారు. వీరిని ఎంతమంది విమర్శించినా.. వారి జీవనశైలిని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకున్నారు. జీవనోపాధి ఎక్కడ ఉంటే అక్కడికి తరలి వెళ్తారు. యూదుల కుటుంబాల్లో తల్లిదండ్రులు విద్యకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. ఎలాంటి వైఫల్యాలు ఎదురైనా.. వాటిని కట్టుకొని ముందుకు వెళ్లేలా చిన్నప్పటి నుంచే శిక్షణ ఇస్తారు. విజయం ఎలా సాధించాలో పలు రకాలుగా వారికి నేర్పుతూ ఉంటారు.యూదుల గురించి ఒకరి ద్వారా ఒకరు తెలుసుకున్న తర్వాత తమ మనుగడను కాపాడుకోవాలని ఎన్నో రకాలుగా పోరాటాలు చేస్తూ ఉంటారు. వీరిలో అత్యంత ప్రతిభావంతులు అయి ఉండడం వల్ల పరిశోధన రంగంలో విజయవంతం కావడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తారు. ఈ విధంగా యూదులు విజయం కోసం ఎక్కువగా శ్రమించి ప్రపంచంలో ప్రత్యేకంగా నిలుస్తారు. అందుకే వారికి ఎక్కువగా నోబెల్ బహుమతులు వస్తుంటాయి.

# ఆల్ ఈజ్ వెల్ కాదే...

**విజయవాడ, అక్టోబరు 15, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే తాను 1995 ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. అయితే టీడీపీ కార్యకర్తలు మాత్రం మళ్లీ తమ కథ మొదటికే వచ్చిందని సోషల్ మీడియాలో బాధను వెళ్లగక్కుతున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కార్యకర్తలకు మాత్రం న్యాయం జరగడం లేదని వారు బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. తమకు పదవుల విషయంలోనూ, ఇతర పనుల అంశంలోనూ అన్యాయం జరుగుతుందని తెలుగు తమ్ముళ్లు ఆక్రోశిస్తున్నారు. ఎమ్మెల్యేలు తమకు లాభం వచ్చిన వారికే అన్ని రకాలుగా ప్రయోజనాలు అందిస్తున్నారని, గత ఐదేళ్లు జెండా పట్టుకుని వైసీపీ ప్రభుత్వంలో తెగించి పోరాటం చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పట్టించుకోవడం లేదంటున్నారు. . అనేక మంది తెలుగు తమ్ముళ్లు సోషల్ మీడియాలో ఇదే రకమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ లు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా అక్కడ నేతలు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. కానీ తమ అభిప్రాయాలను చెప్పుకునేందుకు అవసరమై సమయాన్ని ఇవ్వకపోవడంతో తాము నిజాలు వెల్లడించలేకపోతున్నామని కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను ప్రాణంలా చూసుకుంటానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పార్టీ నాయకత్వం మర్చిపోయిందని కొందరు తెలుగు తమ్ముళ్లు సూటిగా పార్టీ సోషల్ మీడియా వేదిక ద్వారానే ప్రశ్నిస్తున్నారు. . ఇటీవల కాలంలో ప్రభుత్వం అనేక అంశాల విషయంలో వివాదాలు ఎదుర్కొన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా యాక్టివ్ గా లేకపోవడం అందుకు నిదర్శనమని చెబుతున్నారు. మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో చేసిన ప్రకటన విషయంలో గాని, ములకలచెరువు కల్తీ మద్యం కేసులో టీడీపీ కార్యకర్తల నుంచి పార్టీకి అండగా స్పందన లేకపోవడాన్ని గుర్తించాలంటున్నారు. ఇప్పటికీ చంద్రబాబు నాయుడు గతంలో మాదిరిగా అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆల్ ఈజ్ వెల్ అనుకుంటే వచ్చే ఎన్నికల్లో ఇబ్బందులు పడతామని, గ్రౌండ్ లెవెల్ రియాలిటీని తెలుసుకోవాలనుకుంటే కార్యకర్తల మనోభిప్రాయాన్ని తెలుసుకోవాలని వారు సూచిస్తున్నారు. మరి పార్టీ నాయకత్వం క్యాడర్ గోడు పట్టించుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.

# ఎన్నికలు జరిగితే... ఎవ్వరికి ఛాన్స్...




**హైదరాబాద్, అక్టోబరు 15, ( వెలుతురు)**

తెలంగాణలో కాంగ్రెస్ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చి 22 నెలలు అయింది. అయితే గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే.. కాంగ్రెస్ పాలనలో కొత్తదనం కనిపించడం లేదు. హామీలు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి కూడా అధికార కాంగ్రెస్ భయపడుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తోంది. గెలిచి కాంగ్రెస్‌పై వ్యతిరేకత లేదని నిరూపించుకోవాలని అధికార పార్టీ ప్రయత్నిస్తోంది. తమ ఖాతాలో వేసుకోవాలని కమలనాథులు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ, ముఖ్యంగా జూబ్లీహిల్స్ ప్రజల నాడి భిన్నందగా ఉంది,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం నేపథ్యంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలు మళ్లీ వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రజాభిప్రాయం ప్రకారం తెలంగాణలో ఇప్పుడే ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ సుమారు 85 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ అంచనాలు ముఖ్యంగా పట్టణాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కనిపిస్తున్న మూడ్‌ను ప్రతిబింబిస్తున్నాయి. జూబ్లీహిల్స్ వంటి ప్రాధాన్య ప్రాంతాల్లోని ఓటర్లు స్పష్టంగా చెబుతున్నది "కేసీఆర్ పాలనలో కనిపించిన అభివృద్ధి స్థాయిలను ప్రస్తుత ప్రభుత్వం చేరుకోలేకపోతోంది." రోడ్ల విస్తరణ, కాలువ వ్యవస్థ, స్మార్ట్‌లైటింగ్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పని దిశలో స్థానికంగా మాగంటి గోపీనాథ్ పేరు వినిపిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రద్ధ పెట్టకపోవడం వల్ల ఈ ప్రాంతంలో కాంగ్రెస్‌పై నిరుత్సాహం పెరుగుతోందని పౌరులు పేర్కొంటున్నారు.ప్రజల అభిప్రాయాల ప్రకారం కేసీఆర్ పాలన పద్ధతి స్థిరత్వం, ప్రణాళికాబద్ధతకు కేరాఫ్‌గా ఉండగా, రేవంత్ వైఖరి ఎక్కువగా ప్రతిస్పందనాత్మకంగా, ప్రచారాధారితమైందని భావిస్తున్నారు. పథకాల నిరంతరత, బహుళ కార్యక్రమాల రూపకల్పన, శక్తివంతమైన బ్యూరోక్రసీ నియంత్రణ వంటి అంశాలలో కేసీఆర్ రికార్డు గుర్తు చేస్తున్నారు. కొత్త ప్రభుత్వంపై ఆశలు ఉన్నప్పటికీ, నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.2023లో కేసీఆర్ ఇచ్చిన హామీలను మించి అమలుచేస్తామని పార్టీ వర్గాలు ప్రకటించడం గ్రామీణ ప్రజల్లో విశ్వాసం కలిగించింది. రైతు బంధు, దళిత బంధు, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాలు ఇంకా గుర్తుండే స్థాయిలో ఉన్నాయి. ఇక కాంగ్రెస్ 2023 ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పాలను మించి పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామీణ ఓటర్లు కాంగ్రెస్‌ను విశ్వసించారు. హైదరాబాద్‌లో "వాగ్దానాలు కంటే వాస్తవ పనులు ముఖ్య" అన్న భావన బలంగా వినిపిస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ కేంద్రం, పట్టణ అభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన కృషితో ప్రత్యేక ప్రాధాన్యం పొందింది. మాగంటి గోపీనాథ్ రాజకీయ మైదానంలో పునరుద్ధరణకు ప్రజల విశ్వాసం ఒక బలమైన సంకేతమని స్థానిక విశ్లేషకులు గుర్తిస్తున్నారు. అదే సమయంలో, రేవంత్ రెడ్డి ప్రాధాన్యం గల నిర్ణయాలు హైదరాబాద్ మధ్యతరగతి వర్గంపై ప్రభావం చూపలేదని భావిస్తారు.ప్రస్తుత సామాజిక-రాజకీయ పరిస్థితులు చూస్తే, పట్టణ- గ్రామీణ రెండు స్థాయిల్లో కూడా కేసీఆర్ నాయకత్వంపై ఒక నోస్టాల్జియా కొనసాగుతున్నట్టు కనిపిస్తోంది. రాబోయే నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల అంచనాలను అనుసరించి పనిచేయగల సామర్థ్యం ఉంటేనే ఆ ప్రభావాన్ని తగ్గించగలదని నిపుణుల అంచనా.

# లిక్కర్ స్కామ్ వైసీపీ వైపు టర్న్ అవుతుందా?



**విజయవాడ, అక్టోబరు 15, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్ లో కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన కారకుడుగా ఏ1 నిందితుడు జనార్ధన్ రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయి. తాను వైసీపీ హయాంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేశానని జనార్ధన్ రావు ఎక్సైజ్ విచారణలో తెలిపారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఆ కార్యక్రమాన్ని మానేశానని చెప్పుకొచ్చారు. అయితే జోగి రమేష్ ఫోన్ చేసి టీడీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు తిరిగి నకిలీ మద్యం తయారు చేయాలని చెప్పడంతోనే తాను తిరిగి ఈ పనికి పూనుకున్నానని నిందితుడు జనార్ధన్ రావు చెప్పడం వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తుంది.ములకలచెరువు మద్యం కల్తీ మద్యం కేసులో జనార్ధన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. జనార్ధన్ రావు వీడియో ఒకటి బయటకు రావడంతో సంచలనంగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, టీడీపీ అధికారంలోకి రాగానే ఆపానని జనార్ధన్ రావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. తనకు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జోగి రమేష్ ఫోన్ చేసి నకిలీ మద్యాన్ని తయారు చేయాలని కోరినట్లు జనార్ధన్ ఎక్సైజ్ అధికారుల విచారణలో తెలిపినట్లు ఆ వీడియోలో జనార్ధన్ రావు చెప్పడాన్ని బట్టి చూస్తే జోగి రమేష్ చుట్టూ కల్తీ మద్యం ఉచ్చు ఆయన చుట్టూ బిగుసుకుంటుందని చెప్పొచ్చు. మరొకవైపు జనార్ధన్ రావు ఫోన్ పోయిందని చెప్పినా సిమ్ ను యాక్టివ్ చేసే పనిలో ఎక్సైజ్ అధికారులున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మొన్ననే జోగి రమేష్ అన్నారు. కొందరిని ఇరికించే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. దానికి తగినట్లుగానే జనార్ధన్ రావు కూడా జోగి రమేష్ పేరు చెప్పడంతో ఆయనను విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జోగి రమేష్ ను ఎప్పుడైనా అదుపులోకి తీసుకోవచ్చన్న ప్రచారం జరుగుతుంది. 2021లోనే విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేశానని జనార్ధన్ ఒప్పుకోవడం, జోగి రమేష్ ప్రమేయం ఉందని చెప్పడంతో నకిలీ మద్యం కేసు వైసీపీ వైపు టర్న్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ నేతలు మాత్రం జనార్ధన్ రావు వీడియో చూస్తుంటే కుర్చీలో కూర్చోబెట్టి కావాలని చెప్పించినట్లు కనపడుతుందని అంటున్నారు. తమపై బురదను కడుక్కోలేక వైసీపీపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

***- చాట్ లీక్... కలకలం***

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు మరో సంచలన ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు , మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ చాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాజకీయ వర్గాల్లో పెను కలకలం సృష్టిస్తోంది.

***- చాట్‌లో వెల్లడైన సంచలన విషయాలు***

వాట్సాప్ చాట్ ప్రకారం.. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీకి పాల్పడినట్లు నిందితుడు జనార్దన్ రావు అంగీకరించాడు. ఈ చాట్‌లో బయటపడిన కీలక అంశాలు ఇవీ.వ్యాపారం ఆపమని ఆదేశం: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జోగి రమేష్ ఆదేశాల మేరకే నకిలీ మద్యం వ్యాపారం ఆపేశామని జనార్దన్ రావు వెల్లడించారు.తిరిగి ప్రారంభించమని ఆదేశం: ఏప్రిల్ 2025లో జోగి రమేష్ ఫోన్ చేసి, "టిడిపి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేలా మళ్లీ తయారీ మొదలు పెట్టు" అని చెప్పినట్లు చాట్‌లో స్పష్టంగా ఉంది. తంబళ్లపల్లి నియోజకవర్గంలో సూచన: అక్కడి నుంచి మొదలుపెడితే చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లవచ్చు అని జోగి రమేష్ సూచించినట్టు వివరించారు.వేర్వేరు పేర్లతో గదులు అద్దెకు తీసుకుని, మద్యం తయారీకి యంత్రాలు ఏర్పాటు చేశారు. దీని తర్వాత సాక్షి మీడియా ముందు ఉంచి లీక్ ఇచ్చి రైడ్ చేయించడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్లాన్‌ను ఈ చాట్‌లో స్పష్టంగా వెల్లడించారు.జనార్దన్ రావు ఫిర్యాదు ప్రకారం, జోగి రమేష్ చిన్నప్పటి పరిచయాన్ని అడ్డుపెట్టుకుని నమ్మించి మోసం చేశాడని పేర్కొన్నాడు. అలాగే, ఈ వ్యవహారంలో జై చంద్రారెడ్డికి అసలు సంబంధం లేదని స్పష్టం చేశాడు.


***- జోగి రమేష్ స్పందన..***

ఈ వ్యవహారంపై జోగి రమేష్ మొదట స్పందిస్తూ, జనార్దన్ రావు ఎవరో తనకు తెలియదని, తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆ తర్వాత, పరిచయం ఉన్నప్పటికీ స్నేహితుడేమీ కాదని, జనార్దన్ తన ఇంటికి రాలేదని, సంబంధం లేని విషయాలను వెల్లడించాడని తెలిపారు.ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఏలూరు రేంజ్ ఐజీ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయబడింది. సిట్ అధికారులు ఇప్పటికే సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. జోగి రమేష్‌పై ఆరోపణలు, అసలు కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

***- రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం స్పందన***

మాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి రావడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్ర జరిగిందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద సంచలనం సృష్టించాయి. ప్రభుత్వం ఈ వ్యవహారంపై కఠినంగా ఉండాలని, ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉన్నా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెను దుమారం రేపనుంది. జనార్దన్ రావు%-%జోగి రమేష్ చాట్ లీక్, ఇతర సాక్ష్యాలు సిట్ దర్యాప్తుకు మార్గం చూపుతున్నాయి. ఈ కేసులో వచ్చే రోజుల్లో రాజకీయ పరిణామాలు, అధికారుల చర్యలు రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

# ఉత్తరభారతంలో పెరుగుతున్న పారిశ్రామిక ప్రముఖులు




**ముంబై, అక్టోబరు 15, ( వెలుతురు)**


భారత దేశంలో 2025 సంవత్సరానికి సంపన్నుల జాబితా విడుదలైంది. ఏటా ఫోర్బ్స్ సంస్థ ఈ జాబితాను ప్రకటిస్తుంది.గత కొన్నేళ్లుగా ఈ జాబితాలో ఇద్దరు టాప్ 2లో ఉంటున్నారు. ఇక టాప్ 10లో ఉత్తర భారతీయుల ఆధిపత్యం కొనసాగుతోంది. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ వంటి ఉత్తరాది పారిశ్రామిక ప్రముఖులు అగ్రస్థానాల్లో ఉన్నారు. ఇంధన, ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్టీల్, టెలికామ్ వంటి రంగాల్లో ఈ వ్యాపారులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర వహిస్తున్నారు. ఈ ముగ్గురు వ్యాపారులు కలిపి లక్షల కోట్లు విలువ చేసే సంపదను నిర్వహిస్తున్నారు. బిలియనీర్ జాబితాలో మూడో స్థానంలో సావిత్రి జిందాల్, నాలుగో స్థానంలో సునీల్ మిట్టల్, ఐదో స్థానంలో శివ్ నాదార్ వంటి ప్రముఖులు ఉన్నారు.సంపన్నుల జాబితాలో దక్షిణ భారత వ్యాపారులు ఒకరిద్దరే ఉంటున్నారు. టాప్ 20 స్థానాల్లో ఒక్క దక్షిణ భారతీయుడు కూడా లేడు. దీనికి కారణాలు పరిశ్రమలు పరిమితి, పెట్టుబడి వాతావరణం, వ్యవహార సరళి భిన్నత్వం. ముఖ్యంగా పెద్ద పారిశ్రామిక, ఇంధన రంగాలు ఉత్తరాది ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయి. దక్షిణాది బ్రాండ్‌లు ఐటీ, మెడికల్, వినోద రంగాల్లో విజయవంతమవుతున్నప్పటికీ, విస్తృత ఆర్థిక శక్తి నిలిచేందుకు పెద్ద పారిశ్రామిక పెట్టుబడులు తక్కువగా ఉండటం వలన ఈ పరిస్థితి నెలకొంది.అయితే ఐటీ హబ్స్, స్టార్టప్‌లు, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో దక్షిణాది వ్యాపారులు పెద్ద పురోభాగాన్ని తీసుకున్నారు. కొత్త ఆవిష్కరణలు, డిజిటల్ సేవలు, సాంకేతిక రంగాల్లో వేగంగా ప్రగతిని సాధిస్తున్నారు. ఈ రంగాల్లో పెరుగుదలతో సమీప భవిష్యత్తులో వారి ప్రాధాన్యత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.ఉత్తర భారత దేశం ఒక వైపు అగ్రి-ఇండస్ట్రీ, ఎనర్జీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో గొప్ప నిపుణత కలిగి ఉంది. కొన్ని రాష్ట్రాలు (ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్) భారీ పారిశ్రామిక కేంద్రాలు. రిలయన్స్, అద్దానీ గ్రూప్ వంటి దిగ్గజ సంస్థల కేంద్రాలు ఈ ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంత ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తుంది. టెలికామ్యునికేషన్, బటాయిల్, స్టీల్, మైనింగ్ రంగాలు ఉత్తరాదిలో బలంగా ఉన్నాయి.పశ్చిమ భారత ప్రాంతాలు (గుజరాత్, మహారాష్ట్ర) వినియోగ వస్త్రాలు, రసాయనాలు, ఆటోమోటివ్, పవర్ ఉత్పత్తి రంగాల్లో ఆశ్చర్యకరమైన అభివద్ధి సాధించాయి. గుజరాత్ వాణిజ్య కేంద్రం, మహారాష్ట్ర ముంబై ఫైనాన్షియల్ హబ్‌గా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ స్థానం దక్కించుకున్నాయి.ఇస్టర్డ్ ప్రాంతం (పశ్చిమ బెంగాల్, ఒడిశా, భువనేశ్వర్) ఇంధన, సహజ వనరుల సేకరణ, త్రైవతి ప్రాసెసింగ్ రంగాల్లో విశేష ప్రగతి సాధించి, భారతదేశ ఆర్థిక విస్తృతిని విస్తరించడంలో సహకరిస్తుంది. ఇక్కడ పారిశ్రామిక సంస్థల పునఃసంస్కరణలు, ఆధునిక దిగుమతులు ప్రాప్తి చెందుతున్నాయి.భారత ఆర్థిక రంగం వివిధ రాష్ట్రాల్లో విభిన్న రంగాలు అధిపతులుగా నిలుస్తూ, దేశ అభివృద్ధికి దోహదపడుతోంది. ఉత్తరాది పరిశ్రమలు, పశ్చిమాది వాణిజ్యం, దక్షిణాది సాంకేతికత, ఇటీవలి స్టార్టప్ సంస్కృతులు భారత ఆర్థిక వృద్ధికి భాగస్వామ్యమవుతున్నాయి. 2025లో భారతదేశపు ధనవంతుల సంపద మొత్తం 1 ట్రిలియన్ డాలర్ల చుట్టూ ఉండగా, గత సంవత్సరం తో పోలిస్తే 9% తక్కువగా నమోదైంది. ఈ తగ్గుదల స్టాక్ మార్కెట్ చిరకాల ఒత్తిళ్లు కారణంగా కలిగింది. ఐటీ, ఇంధన, వాణిజ్య రంగాల్లో రూపాయిలో మిశ్రమ ప్రభావాలు కనిపిస్తున్నాయి.

# సాయిదుర్గాతేజ్ ..సంబరాల ఏటిగట్టు

## బర్త్‌డే విషెస్‌గా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

సాయిదుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎస్.వై.జి' (సంబరాల ఏటిగట్టు). ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్.కె.పి దర్శకత్వం వహిస్తున్నారు. సాయి దుర్గాతేజ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'అసుర సంధ్యవేళ మొదలైంది.. రాక్షసుల ఆగమనం..' అంటూ సాయి దుర్గాతేజ్ పవర్‌ఫుల్ డైలాగుతో ఆకట్టుకున్నారు. 'విరూపాక్ష' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత టాలీవుడ్ హీరో సాయిదుర్గతేజ్ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. ఈ సినిమాకు రోహిత్ కె.పి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రైమ్ షో ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.సాయి ధరమ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి అతడికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. సాయి తేజ్ ఇందులో బాలీ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. 125కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఐశ్వర్యలక్ష్మీ కథానాయికగా నటిస్తుండగా. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# శ్రీకమల్ కొత్త సినిమా కత్తిలాంటి కుర్రాడు

ప్రముఖ దర్శకుడు విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ ప్రస్తుతం తెలుగులో హీరోగా నటిస్తున్నాడు. అతని తొలి చిత్రం 'జిలేబీ' 2023లో విడుదలైంది. విశేషం ఏమంటే... ఈ సినిమాను విజయ్ భాస్కరే డైరెక్ట్ చేశారు. జీవిత, రాజశేఖర్ కుమార్తె శివానీ ఇందులో హీరోయిన్. గుంటూరు రామకృష్ణ, అంజు అస్రాని ఈ సినిమా నిర్మించారు. ఇది మలయాళ చిత్రం 'అది కప్యారే కూటమణి' సినిమాకు రీమేక్. అయితే ఈ సినిమా విడుదల సమయంలో ఇక్కట్లు పడ్డారు నిర్మాతలు. తన కొడుకు నటించిన తొలి చిత్రం విడుదలకు సమస్యలు రావడంతో విజయ్ భాస్కర్ అతనితో రెండో సినిమా చేస్తూ దాన్ని ఆయనే నిర్మించారు. అదే 'ఉషా పరిణయం' . శ్రీకమల్ ఫస్ట్ మూవీ 'జిలేబీ' 2023 ఆగస్ట్ నెలాఖరులో విడుదలైతే, సరిగ్గా యేడాది తర్వాత అదే ఆగస్ట్ నెలలో 'ఉషా పరిణయం' మూవీ రిలీజ్ అయ్యింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ మూవీతో తన్వీ ఆకాంక్ష హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఈ సినిమాను తాము క్వాలిటీతో తీసినా... విడుదల సమయంలో అనుకోని సమస్యలు ఎదురయ్యాయని, వేరే సినిమాలతో పోటీ పడటం ఇష్టం లేక తాము తమ చిత్రాన్ని వాయిదా వేసుకుంటే... అదే రోజుకు మరో పది, పన్నెండు సినిమాలు వచ్చేయని దర్శక నిర్మాత విజయ భాస్కర్ తెలిపారు. 'ఉషాపరిణయం' మూవీ గురించి ఇటీవల ఆయన మాట్లాడుతూ, 'మా అబ్బాయి శ్రీకమల్ ను హీరోగా నిలబెట్టాలని, నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని 'ఉషా పరిణయం' సినిమాను సొంతంగా తీశాం. దాని ద్వారా ఎంత నష్టపోయామనే విషయాన్ని పక్కన పెడితే... మా ప్రధాన లక్ష్యం ఏదైతే ఉందో దానిని ఒక మేరకు నెరవేర్చగలిగాం. ఆ సినిమా శ్రీకమల్ కు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. రాబోయే రోజుల్లో నటుడిగా అతను ఏమిటనేది ఎవరైనా బేరీజు వేసుకోవాలంటే ఆ సినిమా చూడొచ్చు. ఆ మేరకు మేం సక్సెస్ అయ్యాం' అని అన్నారు. ఇప్పుడు అదే ఉత్సాహంతో తన కుమారుడు శ్రీకమల్ తోనే 'కత్తిలాంటి కుర్రాడు' అనే సినిమాను తన దర్శకత్వంలోనే తీయబోతున్నట్టు కె. విజయ భాస్కర్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.




# శర్వానంద్‌తో శ్రీను వైట్ల తదుపరి మూవీ

శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దాంతో మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ ను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అతి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తుందని, వచ్చే యేడాది ప్రారంభంలో ఇది సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు. మరి శర్వా – శ్రీను వైట్ల తొలి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాతో మరోసారి వీరిద్దరూ సక్సెస్ ట్రాక్ ఎక్కుతారేమో చూడాలి.

# శివలో చైను లాగే సీన్ అద్భుతం

కొన్ని సినిమాలు మన మనసుల్లో చెరగని ముద్ర వేస్తాయి. రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'శివ' అలాంటి సినిమానే అని ప్రముఖ ఫిల్మ్ మేకర్ అశుతోష్ గోవారికర్ అన్నారు. ముఖ్యంగా సినిమా ప్రారంభ సన్నివేశాలు, హీరో నాగార్జున నటన, సైకిల్ చైన్ లాగే సీన్‌లు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. నవంబర్ 14న 'శివ' రీరిలీజ్ కానున్న సందర్భంగా సినిమాపై అశుతోష్ గోవారికర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇందులో నాగార్జున నటన అదుర్స్.




# టీవీ షోలో పెళ్లి చేసుకున్న అవికాపై విమర్శలు

## ఇవి వస్తాయని ముందే తెలుసన్న నటి

చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ ఇటీవలే తన ప్రియుడు మిళింద్ చద్వానీని పెళ్లాడిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ఓ టీవీ రియాలిటీ షోలో పెళ్లి చేసుకోవడంతో పలు విమర్శలు ఎదురయ్యాయి. ఆమె వెడ్డింగ్ లుక్‌పై కూడా నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. తాజాగా దీనిపై ఈ జంట ఘాటుగా స్పందించింది. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనేది తనకు చిన్నప్పటి కోరిక అని అవికా అన్నారు. తన నిర్ణయం సరైనదేనని చెప్పారు. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయాన్ని మిళింద్‌కు తెలిపినప్పుడు తను అంగీకరించాడు. ప్రజలు విమర్శిస్తారని ముందే చెప్పాడు. డబ్బు కోసమే అలా చేస్తున్నామని విమర్శలు వస్తాయని తెలిపాడు. కానీ, నా నిర్ణయంపై మేమిద్దరం సంతోషంగానే ఉన్నాం. మిళింద్ అంగీకరించడమే నాకు ముఖ్యం. ప్రజల గురించి పట్టించుకోను. ఇక నా పెళ్లి తంతు మొత్తం సంప్రదాయంగా జరిగింది. అందుకే కొందరు నా వెడ్డింగ్ లుక్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. ఒకవేళ ఈ ట్రోల్స్ నా భర్త లుక్స్‌పై వచ్చిఉంటే నేను బాధపడేదాన్ని.. ఎందుకంటే ఆయన లుక్‌ను నేను డిజైన్ చేశాను. అలా రానందుకు ఆనందంగా ఉందని అవికా అన్నారు. ఇక టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవడంపై వచ్చిన విమర్శలను ఉద్దేశిస్తూ.. అవికా భర్త మిళింద్ మాట్లాడారు. ఈరోజుల్లో కనీసం 50 మంది ఫొటోగ్రాఫర్లు, వీడియో రికార్డు చేసేవారు లేకుండా ఏ పెళ్లి




జరగడం లేదన్నారు. అందరి పెళ్లిళ్లలో ఇలాంటివి కామన్ అన్నారు. అవికా మంచి ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇక ఓ హిందీ రియాలిటీ షోలో సెప్టెంబర్ 30న వీరి వివాహం జరిగిన విషయం తెలిసిందే.

# మహాభారత్ కర్ణుడు పంకజ్ ధీరజ్ మృతి

ప్రముఖ దర్శక, నిర్మాత బి.ఆర్. చోప్రా తెరకెక్కించిన బుల్లితెర ధారావాహిక 'మహాభారత్'లో కర్ణుడి పాత్రను పోషించిన పంకజ్ ధీర్ (68) కాన్సర్ తో బుధవారం కన్నుమూశారు. భారతీయ టెలివిజన్ రంగంలో పంకజ్ ధీర్ కు మంచి గుర్తింపు ఉంది. 'మహాభారత్' సీరియల్ లో కర్ణుడి పాత్రతో ప్రతి ఒక్కరికీ చేరువైన పంకజ్ 'మహా భారత్' తర్వాత 'చంద్రకాంత, ది గ్రేట్ మరాఠా, యుగ్, బధో బాహు'లో నటించారు. అలానే హిందీ చిత్రాలు 'సడక్, సోల్జర్, బాద్ షా' లో యాక్ట్ చేశారు. నటుడిగానే కాకుండా సినిమా రంగంలో ఎంటర్ పెన్యూర్ గానూ తన సత్తా చాటే ప్రయత్నం చేశారు పంకజ్ ధీర్. 2006లో ముంబైలోని జోగేశ్వరి లో తన సోదరుడు సట్లుజ్ ధీర్ తో కలిసి విశగే స్టూడియోజ్ ను ఏర్పాటు చేశారు. అలానే 2010లో మహాభారత్ లోని తన తోటి నటుడు గుఫీ పెయింటర్ తో కలిసి అభినయ్ యాక్టింగ్ అకాడమిని ప్రారంభించారు. పంకజ్ ధీర్ కుమారుడు నికితిన్ ధీర్ కూడా నటుడే కావడం విశేషం. అతను 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్, షేర్షా ' వంటి చిత్రాలలో నటించాడు. టీవీ నటి క్రతికా సెంగర్ ను వివాహం చేసుకున్నాడు.






# రెబల్ ఫ్యాన్స్ బీ రెడీ.. కాటేరమ్మ కొడుకు మళ్లీ వస్తున్నాడు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు గుడ్ న్యూస్. రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 23న అభిమానులకు అదిరిపోయే ట్రీట్ రాబోతుంది. ప్రభాస్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'సలార్: పార్ట్ 1 – సీజ్‌ఫైర్' మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. దీనికి సంబంధించి హొంబలే ఫిలిమ్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2023 డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను అందుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా రీ రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. 'సలార్' మాత్రమే కాకుండా ప్రభాస్ నటించిన 'ఈశ్వర్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'పౌర్ణమి' వంటి చిత్రాలు కూడా రీ రిలీజ్ కాబోతున్నట్లు తెలుస్తుంది.

# నాగబాబు మౌనం దేనికి సంకేతం

**విజయవాడ, అక్టోబర్15( వెలుతురు):**



జనసేన ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి పెద్దగా ప్రస్తావించడం లేదు. ఎక్స్ లోనూ పోస్టు కనిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం తన అన్న చిరంజీవిపై అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలే కారణమని అంటున్నారు. సహజంగా నాగబాబు తన సోదరులు ఎవరిపైనా విమర్శలు వస్తే అసలు ఊరుకోరు. ఆయన వెంటనే కౌంటర్ ఇస్తారు. కానీ కూటమి ప్రభుత్వంలో ఉండటంతో పాటు తాను పార్టీ ఎమ్మెల్సీగా ఉండటంతో నాగబాబు కొంత తనను తాను సంబాళించుకుని సంయమనంతో వ్యవహరిస్తున్నారని అంటున్నారు. నిజానికి చిరంజీవి ఫ్యాన్స్ హైదరాబాద్ లో మీటింగ్ పెట్టినప్పుడు కూడా నాగబాబుకు తెలిసే జరిగిందంటారు. ఆయనను సంప్రదించిన తర్వాతనే చిరంజీవి బ్లడ్ బ్యాంకులో మీటింగ్ వారు పెట్టుకున్నారని, అయితే తాను మాత్రం పెదవి విప్పకుండా కొంత సంయమనం పాటించారని చెబుతున్నారు. అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ మాట్లాడిన దానికి మెగాస్టార్ చిరంజీవి ఒక ప్రకటన చేసి ఊరుకున్నారు. అయితే మెగా ఫ్యాన్స్ మాత్రం ఇప్పటికీ సోషల్ మీడియాలో నందమూరి బాల కృష్ణకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతూనే ఉన్నారు. దీనిని కూడా నాగబాబు కానీ, పవన్ కల్యాణ్ కానీ ఎవరూ ఖండించలేదు. అసలు ఆ విషయాన్ని ఇద్దరూ ఇంతవరకూ ప్రస్తావించలేదు. గతంలో బాలకృష్ణ పై నాగబాబు చేసిన విమర్శలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ అంటే ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి మౌనంగా ఉన్నారని భావించినా నాగబాబు సైలెంట్ గా ఉండటానికి మాత్రం కారణం రాజకీయ కారణమేనని అంటున్నారు. అయితే మౌనంగా ఉన్నప్పటికీ తన కోపాన్ని సన్నిహితుల వద్ద నాగబాబు ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. నాగబాబు విదేశాల నుంచి వచ్చిన చిరంజీవితో భేటీ అయిన సందర్భంలోనూ ఈ ప్రస్తావన రావడంతో చిరంజీవి కూడా ఆ విషయాన్ని వదిలేయాలని సూచించడంతో నాగబాబు మౌనంగా ఉన్నారని అంటున్నారు. అయితే తన అన్న చిరంజీవిపై చేసిన వ్యాఖ్యల నుంచి ఇంకా తేరుకోలేని నాగబాబు మాత్రం ప్రస్తుతం ఏపీ రాజకీయాల విషయంలో మాత్రం పెద్దగా స్పందించడం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

# ఎమ్మెల్సీలు సేఫ్...




**విశాఖపట్టణం, అక్టోబర్15( వెలుతురు):**

వైసీపీ అధికారంలో ఉండగా ఎమ్మెల్సీగా ఎన్నికయిన వారు ఇద్దరు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. అయితే వీరిద్దరూ ఏ పార్టీ వైపు ఉన్నారంటే వైసీపీకి మద్దతుదారులుగానే ఉన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ వీరిపై అనర్హత వేటు పడలేదు. దీంతో వీరు సస్పెండ్ అయినా వైసీపీ నేతలుగానే శాసనమండలిలో కొనసాగుతుండటం చర్చనీయాంశమైంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దువ్వాడ శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లా అనంతబాబులను గత వైసీపీ హయాంలో ఎమ్మెల్సీ పదవి వరించింది. వారు పార్టీ కోసం చేసిన పనితీరును గమనించి నాడు జగన్ వీరిద్దరికీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. దువ్వాడ శ్రీనివాస్ అయితే టెక్కలి సీటు కూడా కేటాయించారు.. రంపచోడవరంలో పట్టున్న నాయకుడిగా పేరున్న అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో నిందితుడిగా మారి కొన్నాళ్ల పాటు జైలులో ఉండి బెయిల్ పై బయటకు వచ్చారు. అయితే డ్రైవర్ ను హత్య చేసి ఇంటికి పార్సిల్ చేశారన్న ఆరోపణలను గతంలో టీడీపీ చేసిన విమర్శలు జనంలోకి వెళ్లాయి. ఈ ఘటన కూడా గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణమయిందని చెప్పాలి. అందుకే వెంటనే వైసీపీ నష్టనివారణ చర్యల్లో భాగంగా అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే సస్పెండ్ చేసి ఇన్నేళ్లవుతున్నా పదవి మాత్రం పదిలంగానే ఉంది. దీంతో ఆయన అనధికారికంగా వైసీపీ నేతగానే చలామణి అవుతున్నారు. . ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయా? టెక్కలి నుంచి పోటీ చేసి... ఇక మరొకనేత దువ్వాడ శ్రీనివాస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ నేత, ప్రస్తుత మంత్రి అచ్చెన్నాయుడు చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. దువ్వాడ జీవితంలోకి దివ్వెల మాధురి ఎంట్రీతో ఆయన ఫ్యామిలీ ట్రబుల్స్ లో ఇరుక్కున్నారు. ఈ విషయం మీడియాలో హైలెట్ కావడంతో వెంటనే దువ్వాడ శ్రీనివాస్ ను కూడా వైసీపీ సస్పెండ్ చేసింది. అయితే ఆయన కొన్నాళ్ల నుంచి రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. వ్యాపారాలకు పరిమితమయ్యారు. హైదరాబాద్ లోనే ఎక్కువ సమయం ఉంటున్నారు. ఎమ్మెల్సీ పదవికి మాత్రం రాజీనామా చేయలేదు. అయితే బహిరంగంగా ఇద్దరూ వైసీపీకి మద్దతు పలకపోతున్నప్పటికీ ఇద్దరు ఎమ్మెల్సీలు పరోక్షంగా వైసీపీకి అండగా నిలుస్తుండటం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**- సస్కూటీని ఢీకొన్న టిప్పర్...ముగ్గురు దుర్మరణం**

**కామారెడ్డి, అక్టోబర్15( వెలుతురు):**




భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 44వ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్, స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికుల ద్వారా సమచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసుల కథనం ప్రకారం.. భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఉన్న 44వ జాతీయ రహదారిపై ఎలక్ట్రిక్ స్కూటీపై నలుగురు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్ స్కూటీని ఢీకొట్టింది. దీంతో 3 సంవత్సరాల బాలుడు, మహిళ, వృద్ధుడు అక్కకక్కడే మృతి చెందగా.. ఆరు నెలల పాప పరిస్థతి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ పాపను కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# నకిలీ మద్యం నివారణకు కఠిన చర్యలు

**- మద్యం దుకాణాలు, బార్లలో నాణ్యమైన మద్యం**

**- ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం సీసాపై కోడ్ స్కాన్**

**- మద్యం నాణ్యతపై ప్రతి దుకాణం వద్ద బోర్డులు ఏర్పాటు**

**- బార్ లేదా దుకాణాల్లో నిత్యం రిజిస్టర్‌లో లిక్కర్ నమోదు**

**- ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు**

**అమరావతి, అక్టోబర్15( వెలుతురు):**

రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నాణ్యమైన మద్యం అమ్మేలా కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు ఇచ్చారు. ఇకపై ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం సీసాపై కోడ్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. విక్రయించే మద్యం నాణ్యమైనదని ధ్రువీకరించినట్టు ప్రతి దుకాణం, బార్ల వద్ద ప్రత్యేక బోర్డులు పెట్టాలి. మద్యం సీసాపై సీల్, క్యాప్, హోలోగ్రామ్, ప్రామాణికత తనిఖీ చేయాలి. ప్రతి దుకాణం, బార్‌లో డైలీ లిక్కర్ రిజిస్టర్ అమలు చేయాలి. ఎక్సైజ్ సిబ్బంది రోజూ మద్యం దుకాణాల్లో ర్యాండమ్‌గా తనిఖీ చేసి, వివరాలను దుకాణంలోని రిజిస్టర్‌లో నమోదు చేయాలి. డిపో నుంచి మద్యం అందాక కనీసం 5 శాతం సీసాలు స్కాన్ చేయాలి. తనిఖీల్లో నకిలీ మద్యం గుర్తిస్తే ఎక్సైజ్ సిబ్బందికి ఫిర్యాదు చేయాలి. నకిలీ మద్యం దొరికితే లైసెన్స్ రద్దు చేసి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. నకిలీ మద్యంపై ఫిర్యాదులకు పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని ఆదేశాలు. ఇచా÷-చరు. ఫిర్యాదులను 24 గంటల్లో విచారించి నివేదించాలి. ఈ మేరకు రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలను ఎక్సైజ్ శాఖ అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని నిబంధన విధించింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పని సరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శిం చాలని ఆదేశాలు జారీ చేసింది. 'ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం' అని బోర్డులు పెట్టాలని నిబంధనల్లో తెలిపింది. వినియోగదారులకు విక్రయించే ముందు, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ ప్రామాణికతను ధృవీకరించాలని నిబంధన విధించింది ప్రభుత్వం. మద్యం బాటిల్‌పై సీల్, క్యాప్, హోలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌లో 'డైలీ లిక్కర్ జెన్యునైనెస్ వెరిఫికేషన్ రిజిస్టర్' అమలు చేయాలని ఆదేశించింది. రిజిస్టర్‌లో



అమ్మిన మద్యం బ్రాండ్లు, బ్యాచ్ నంబర్,రిజిస్టర్లో నమోదు చేయాలని ఆర్డర్స్ పాస్ చేసింది. క్యూఆర్ కోడ్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డేటా ద్వారా రియల్ టైమ్ డేటాలో ప్రదర్శించాలని నిబంధన పెట్టారు. ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలో ర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిస్టర్లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకం చేయాలని పేర్కొంది. డిపో నుంచి మద్యం స్టాక్ అందిన తర్వాత, ప్రతి షాప్, బార్‌లో ప్రతి సరకులోని కనీసం 5 శాతం బాటిళ్లను స్కాన్ చేయాలనే నిబంధనను విధించింది. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో పేర్కొంది. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని.. తనిఖీల్లో నకిలీ మద్యం కనుక్కుంటే వెంటనే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అధికారి లేదా లైసెన్సు దారుడు నకిలీ మద్యంపై ఫిర్యాదు చేయకపోతే నకిలీ మద్యానికి సహకరించడం, నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించాలని తెలిపింది. నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు చేయడం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నకిలీ మద్యంపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు 24 గంటలు పనిచేసే పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని.. కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి సమర్థంగా నిర్వహించాలని.. ఫిర్యాదులను 24 గంటల్లోనే విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని అబ్కారీ శాఖ ఎండీ, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

# దిశా, దశ మార్చే నవంబర్ నెల

**విశాఖపట్టణం, అక్టోబర్15( వెలుతురు):**

నవంబర్ నెల.. ఏపీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మార్చేలా నవంబర్ నెలలో అడుగులు పడనున్నాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే అన్నింటికంటే ముందుగా టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు కోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అలాగే కాగ్నిజెంట్ కూడా క్యాంపస్ ఏర్పాటు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగ అభివృద్ధిలో నవంబర్ నెల కీలకంగా మారనుంది. నవ్యాంధ్రకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. దీంతో దిగ్గజ సంస్థల చూపు ఏపీ వైపు మళ్లుతోంది. ఈ క్రమంలోనే ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. అందులో కొన్ని ప్రాజెక్టులు వేగంగా అడుగులు పడుతున్నాయి కూడా. అయితే నవంబర్ నెల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశ, దిశను మార్చేలా కనిపిస్తోంది. రెండు కీలక ప్రాజెక్టులకు నవంబర్ నెలలో శ్రీకారం చుట్టనున్నారు. విశాఖపట్నంలో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు అన్నింటికంటే మ్నుందుగా ఆసక్తి చూపించింది టీసీఎస్.. ఆ తర్వాతనే ఒక్కొక్క కంపెనీ ఏపీవైపు, అందులోనూ విశాఖవైపు దృష్టి సారిస్తూ వచ్చాయి. ఈ క్రమంలోనే నవంబర్ నెలలో టీసీఎస్ తన కార్యకలాపాలు




ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.విశాఖపట్నంలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో తొలుత ఒప్పందం చేసుకున్నది కూడా టీసీఎస్ కావటం విశేషం. ఇక టీసీఎస్ కోసం రుషికొండ సమీపంలోని ఐటీహిల్స్‌పై భవనాన్ని కూడా ఏపీ ప్రభుత్వం కేటాయించింది. హిల్-3లోని మిలీనియం టవర్స్ లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఈ భవనంలో ఉద్యోగులు పనిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఏర్పాట్లు కూడా తుది దశకు చేరుకున్నాయి. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా తెలిపారు.టీసీఎస్ క్యాంపస్‌లో తొలిదశలో 2 షిఫ్టులలో 2000 మంది ఉద్యోగులు పనిచేస్తారు. ఆ తర్వాత ఉద్యోగుల సంఖ్యను క్రమంగా ఆరు వేలకు పెంచాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకు తగ్గట్లుగా మిలీనయం టవర్స్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ఈ భవనం నుంచి తాత్కాళికంగా కార్యకలాపాలు సాగిస్తూనే.. టీసీఎస్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. రూ.1,370 కోట్లతో 12000 మందికి ఉపాధి కల్పించనుంది. టీసీఎస్ క్యాంపస్ కోసం ఏపీ ప్రభుత్వం ఐటీహిల్-3పై 22 ఎకరాలను కేటాయించింది. ఎకరా 99 పైసలకు చొప్పున కేటాయింపులు చేశారు.మరోవైపు టీసీఎస్ బాటలోనే మరో ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టనుంది. రూ.1,582 కోట్లతో విశాఖలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. కాగ్నిజెంట్ క్యాంపస్ ద్వారా సుమారుగా 8000 మందికి ఉద్యోగాలు రానున్నాయి.. ఈ నేపథ్యంలో కాగ్నిజెంట్ సంస్థకు కూడా ఎకరా భూమి 99 పైసలకు కేటాయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాపులుప్పాడ వద్ద 21.31 ఎకరాల భూమి కేటాయించింది. మరోవైపు కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో రవి కుమార్ వచ్చే నవంబర్‌లోనే విశాఖపట్నం పర్యటించనున్నారు. ఈ పర్యటనలోనే ఆయన విశాఖ కాగ్నిజెంట్ క్యాంపస్ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇవి కాకుండా గూగుల్ డేటా సెంటర్.. రూ.లక్ష కోట్లతో టీసీఎస్ డేటా సెంటర్ ఏర్పాటు కానున్నాయి.

# కూటమి మధ్య ఫిలిం కార్పొరేషన్ రచ్చ

**అనంతపురం, అక్టోబర్15( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణల మధ్య మరో వివాదం తలెత్తినట్లు కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో మళ్లీ మెలిక పడినట్లే కనిపిస్తుంది. టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేన నేత కందుల దుర్గేష్ ఉన్నారు. అందులోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినిమా రంగానికి చెందిన వారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలవుతున్నప్పటికీ ఇప్పటి వరకూ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎవరినీ నియమించకపోవం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇది ఇద్దరి మధ్య నెలకొన్న వివాదమే కారణమని తెలుస్తోంది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నామినేటెడ్ పదవిని హెూల్డ్ లో పెట్టినట్లు పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి. అనుకుంటున్నట్లు మరోసారి ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణల మధ్య విభేదాలు తల్తెయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి పవన్ కల్యాణ్ పేరును ఎప్పుడో ఖరారు చేశారు. బహిరంగంగా కూడా చెప్పారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా అవుతారని ఆయన బహిరంగంగానే వెల్లడించారు. పవన్ కల్యాణ్ ప్రకటన తర్వాత అది కార్యరూపం దాల్చకపోవడానికి



నందమూరి బాలకృష్ణ మెలిక పెట్టడమే కారణమన్న వార్తలు పార్టీ వర్గాల్లో హల్ చల్ చేస్తున్నాయి. దీంతో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకంలో ఆచితూచి వ్యవహారించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. బాలకృష్ణ వ్యతిరేకించడంతో... నిర్మాత ఎ.ఎం రత్నం పేరును నందమూరి బాలకృష్ణ వ్యతిరేకించినట్లు తెలిసింది. అదే సమయంలో తాను ఒక పేరును అధినాయకత్వం ముందుంచినట్లు సమాచారం. అయితే పవన్ కల్యాణ్ కు చెందిన జనసేన పార్టీ నేత సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం జరగకపోవడం ఈ ఊహాగానాలను బలపరుస్తున్నాయి. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ కూడా ఇటీవల అసెంబ్లీలో ఫ్రస్టేషన్ కు లోనయింది అందుకేనంటున్నారు. అదే సమయంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో లూలూ గ్రూపు విషయంలో తన అభ్యంతరాలను పవన్ కల్యాణ్ కుండ బద్దలు కొట్టినట్లు తెలిసింది. దీంతో ఇటు పవన్ కల్యాణ్, అటు నందమూరి బాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం విషయంలో పట్టుబట్టడం వల్లనే నియామకం ఇప్పటి వరకూ జరగలేదంటున్నారు. విజయవాడ దుర్గ గుడి దేవస్థానం కమిటీ ఛైర్మన్ పదవిని తన మనిషికే ఇప్పించుకోవడంలో నందమూరి బాలకృష్ణ సక్సెస్ అయ్యార. మరి ఈ విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com